సంపుటం 13 సంచిక 182

రిజిస్టరు నెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 5—8—1960 శుక్రవారము

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు
7 నయాపైసలు

101285

కజగం నల్లజెండాల ప్రదర్శనోద్యమ విరమణ

మద్రాసు, ఆగస్టు 4

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీనెల 6 నుండి 16 వరకు మద్రాసు రాష్ట్రంలో పర్యటించనున్న సందర్భంగా ద్రవిడ మున్నేట్ర కజగంవారు తాము నిర్వహించ దలచిన నల్లజండాల ప్రదర్శనల్ని విరమించుకుంటూ నేడు ప్రకటించారు.

గొప్ప వేలం అమ్మకము

నారాయణగూడాలో న్యూ ఆర్ట్సు మరియు సైన్సు కాలేజి వెనుక సిమెంటురోడ్ పైన ఎడెన్ గార్డెన్ రోడ్‌నందు గార్డెన్‌తో కూడియున్న ఒక అందమైన బంగ్లా నెం. 8-6-108 స్కూళ్ళు, కాలేజీలకు సమీపము, అన్ని సౌకర్యములు కలిగినటువంటిదానిని తేది 7-8-60 ఆదివారం ఉ॥ 10-00 గంటలకు వేలంలో అమ్మబడును.

ఆంధ్రజనత ఆక్షనీర్స్,
సుల్తాన్‌బజార్, బషీరాబాగ్ రోడ్.
ఫోన్ నెం. 4-2-92

సోమవారానికి మొత్తం కాంగోనుండి బెల్జియం సేన నిష్క్రమణ

లేకుంటే తీవ్ర నిర్దిష్ట చర్యలు; లుముంబా

స్వతంత్ర రాజ్యాలన్నింటి సాయానికై కటాంగావిజ్ఞప్తి

కటాంగా భవిష్యత్తు కోసం రిఫరెండం?

సమితికి సవాల్: సమితిచర్య జోక్యంకాదని హామర్షెల్డ్

బ్రస్సెల్స్, ఆగస్టు 4

కాంగో రిపబ్లిక్‌నుండి విడివడినట్టు ప్రకటించుకున్న కటాంగా రాష్ట్ర ఆర్థికమంత్రి జీన్ కిజ్వె నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తమదేశములో సమితి జోక్యం కల్పించుకొనడాన్ని తాము ఎదిరించగలమని ఎప్పటికి వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు.

కటాంగా విషయమై బెల్జియం విరిగిదవాన్ని ప్రదర్శించినది. ఇక బెల్జియంను అర్థయించే బదులు మేమూ పొరుగు రాజ్యాల చెంత చేరు తాము అని అన్నారు వీరు.

పొరుగురాజ్యాలని కటాంగాఆర్థిక మంత్రిచేసినసూచన ముఖ్యంగా రోడేషియా ఫెడరేషన్‌ను గూర్చేనని భావించబడుతున్నది.

కటాంగా సమితి ఆధ్వర్యంలో రెఫరెండాన్ని కోరగలదని ఆ విధంగా కటాంగా స్వతంత్రంగా ఉండదలచినది లేనిది తేల్చవచ్చని వీరు సవాల్ చేశారు. కిజ్వె ప్యారిస్ నుండి నిన్న తిరిగివచ్చారు. తమ దేశం స్వాతంత్ర్యాన్ని ఎన్నటికివదలుకోదని సమితి సైన్యాన్ని సహితం ఎదిరించగలదని అన్నారు. సమితి ప్రధాన కార్యదర్శి కటాంగా రాజధాని ఎలిజబత్‌విల్లికి సివిలియన్ మిషన్ నాయకునిగా రావచ్చని వీరు తెలిపారు.

కటాంగాలో సమితి సైన్యాలు జోక్యానికి కాదని దాగ్

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 4: కటాంగాలోనికి ఐక్యరాజ్యసమితి సైన్యాలు ప్రవేశించడం కాంగో లేక విడిపోయిన కటాంగా రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం కలిగించు కోవడానికి కాదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డు పునరుద్ఘాటించారు.

కటాంగా ప్రభుత్వ హెచ్చరిక

కాంగోనుండి విడిపోయినకటాంగా రాష్ట్రప్రభుత్వం హామర్షెల్డు కొక లేఖ వ్రాస్తూ సమితిసైన్యాలు తమరాష్ట్రానికి వస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. కాంగోలోని లుముంబా ప్రభుత్వ దమననీతిని కటాంగా ప్రభుత్వం ఎదుర్కొంటుందన్నారు.

బెల్జియం ప్రధాని హెచ్చరిక

బ్రస్సెల్స్, ఆగస్టు 4: బెల్జియన్ ప్రధాని గాస్టన్ ఎస్కెన్స్ కటాంగాకు వచ్చేశనివారం సైన్యాన్ని పంపడంలో సమితి తాను సమర్థవంతంగా చేయలేని పనిని చేపడుతున్నదని హెచ్చరించారు.

కాంగో విమోచనం మొత్తం ఆఫ్రికా విమోచనానికి నాంది

ట్యునిస్, ఆగస్టు 4: కాంగోప్రధాని లుముంబా నేడిక్కడి ట్యునీషియా అధ్యక్షుని స్వాగతపత్ర ప్రసంగానికి జవాబిస్తూ కాంగో విమోచనం మొత్తం ఆఫ్రికా అంతటి విమోచనానికే నాందికాగలదన్నారు. ఆఫ్రికా ఐక్యతకు ట్యునీషియా అధ్యక్షుడు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కాంగోలో మార్షల్ లా

కాంగోలోని కాసాయిరాష్ట్రంలో మార్షల్ లా విధించబడింది. అనేకకూనీలు, అక్రమాలూ జరుగుతున్నందున వాటిని నిరోధించడానికేఈచర్య గయికొనబడిందని ప్రధాని ప్రకటించారు.

మున్సిపల్ మజ్లిస్ పార్టీచే విప్‌ఉల్లంఘన

హైదరాబాదు, ఆగస్టు 4

భాగ్యనగర్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీమేయర్ల ఎన్నిక సందర్భంలో సమావేశంలో హాజరుగా ఉండవద్దని వాకాట్ జరపాలని మజ్లిస్ నాయకుడు మజ్లిస్ మున్సిపల్ పార్టికి చెందిన కార్పొరేటర్లందరికీ నిన్న విప్ ఇచ్చాడనీ అయితే అది పనిమాత్రం పాటింపబడలేదని తెలిసింది.

విప్ పాటింపబడకపోగా మజ్లిస్ సభ్యులందరూ హాజరవడం మున్సిపల్ మజ్లిస్ పార్టీనాయకుడుకొత్త మేయర్ శ్రీ దుసాజ్‌కు పూలమాలవేయడం, ఎన్నికలో యిద్దరు మజ్లిస్ సభ్యులు శ్రీ దుసాజ్‌కు ఓటువేయడం జరిగింది.

ఆంధ్రకేసరి చిత్రపటం—దాన్ని ఆవిష్కరిస్తూ జోహార్లర్పిస్తున్న రాష్ట్రపతి డా॥ ప్రసాద్

ఆంధ్రకేసరికి రాష్ట్రపతి జోహార్లు

జూబ్లిహాల్లో 'ఆదర్శపురుషుని' జీవప్రమాణ చిత్రపటావిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 4

చరిత్ర గతంగా వస్తున్న మంచి పరిణామాలనే తప్ప ఆ పరిణామాలకు కారణభూతులైన వారిని సంస్మరించడం అలవాటు లేని మన దేశంలో నవయువకులకు స్ఫూర్తిదాయకం అయ్యేట్లు దేశ భక్తుల్లో అగ్రేసరుడైన స్వర్గీయ టంగుటూరి ప్రకాశం చిత్రపటాన్ని జూబ్లిహాల్లో అలంకరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూనుకున్నందుకు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ హర్షం వెల్లడించారు.

ఈ ఉదయం రాష్ట్రపతి డా॥ ప్రసాద్ జూబ్లిహాలులో ఆంధ్రకేసరి జీవ ప్రమాణ చిత్రపటానికి ఆవిష్కరణోత్సవం జరిపారు. చిత్రపటాన్ని ప్రఖ్యాతాంధ్ర చిత్రకారులు శ్రీ మేమూర సత్యనారాయణమూర్తి వ్రాశారు.

అహింసాయుధాన్ని ప్రకటించి స్వాతంత్ర్యాన్ని సాధించిన మన దేశ స్వాతంత్ర్య చరిత్ర చాల విశిష్టమైనదనీ ఇంకా దాని రచన సంపూర్ణం కాలేదనీ పేర్కొంటూ రాష్ట్రపతి స్వాతంత్ర్య యోధులోకొక్కరేకను మరుగై పోతున్న ఈరోజుల్లో ఆంధ్రకేసరిని సంస్మరించడం సంతోషదాయకమన్నారు. ప్రకాశంతో తన పరిచయాన్ని సంస్మరిస్తూ రాష్ట్రపతి ఆయన మహాత్ముని పిలుపునిచ్చిన 1919 లో రౌలట్ చట్ట సత్యాగ్రహంలో పాల్గొన్నారనీ ప్రతిపాదిత మద్రాసు హైకోర్టుజడ్జి పదవినికూడా కాలదన్ని ప్రాక్టీసు విసర్జించి స్వాతంత్ర్య సమరంలో దూకారనీ ఆయనది సంపూర్ణ త్యాగమయ సేనామయ జీవితమనీ, జోహార్లర్పించారు. ధైర్యశాలి, దేశభక్తుడు, త్యాగజీవి అయిన ప్రకాశం జీవితంనుండి ఆంధ్రులు మార్గదర్శన స్ఫూర్తిని పొందాలని రాష్ట్రపతి ఆశించారు.

సమావేశానికి అధ్యక్షతవహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆంధ్రకేసరి సార్థకనాముడన్నారు. ఆయన కష్టాలమధ్య మరింత ప్రకాశవంతంగా పనిచేయగలిగేవారన్నారు. ఓటమి నెరుగని రాజకీయ చతురధీరుడని ముఖ్యమంత్రి శ్లాఘించారు.

స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రకాశానికి జోహార్లర్పిస్తూ ఆయన ఆంధ్రనాయకుడేకాదు, దేశనాయకుడన్నారు. ఆంధ్రుల్లో ఆయనది అగ్రస్థానమన్నారు. ఆయన త్యాగశీలాన్ని శ్రీ కాళేశ్వరరావు ఉగ్గడిస్తూ అంతటి ఆదర్శ పురుషుని చిత్రపటం జుబ్లిహాల్‌లో అలంకరింపబడడం సముచితవిషయమన్నారు.

ఫిజోను భారతదేశానికి తెప్పించడం వాంఛనీయం కాదు

లోకసభలో ప్రధానినెహ్రూ స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, ఆగస్టు 4

బ్రిటిష్ ప్రభుత్వం ఫిజోకుఎట్టి ప్రోత్సాహమివ్వడంలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు

ఫిజో లండన్‌కు చేరుకోవడం వల్ల ఆతని విషయమై బ్రిటిష్ ప్రభుత్వము ఏమిచేయాలో తెల్పుకోలేక ఇరకాటంలో పడినదిఅని అన్నారునెహ్రూ.

ఫిజోపైహత్యానేరంలాంటిపెక్కు ఆరోపణలు ఉన్నాయి కదా? భారత ప్రభుత్వం ఆతన్ని మనకు బ్రిటిష్‌ప్రభుత్వం అప్పగించేలా ఎందుకు ప్రయత్నించరాదు అని ఒకరు ప్రశ్నించగా ఆతని మనకు అప్పగించుమని కోరడం వాంఛనీయం కాదని ప్రభుత్వం తలచిందని అన్నారు. ఈవిధంగా రప్పించడానికై తొలుత బ్రిటిష్ న్యాయస్థానాలలో ఆతనిపై కొంత విచారణ జరిపించాల్సి ఉంటుంది. ఆతను అక్కడే ఉండదలచే పక్షంలో శాంతియుతంగా ఉండనివ్వడానికై భారత ప్రభుత్వం నిర్ణయించినదిఅని నెహ్రూ వివరించారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ సంయుక్త సమితికి ఫిజో నాగ సమస్యను తీసుకొని వెళ్ళదలుస్తుండవచ్చునని కాని అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. భారతసైన్యంపై ఫిజో చేసిన ఆరోపణల నెహ్రూ ఖండించారు. భారత సైన్యం క్రమశిక్షణాయుతంగా తమ ఉన్నత సాంప్రదాయాలకు అనుగుణముగాపని చేస్తున్నదన్నారు నాగజాతి వర్గాలలో పరస్పరం జరిగే హత్యాకాండలతో భారతసైన్యానికి ఎట్టి సంబంధం లేదన్నారు.

చంద్రాయణగుట్టవద్ద ఎవరో గుర్తుతెలియనివ్యక్తిశవం

హైదరాబాద్, ఆగస్టు 4

ఫలక్నుమా సమీపములో చంద్రాయణగుట్ట వద్ద ఒక గుట్టపై పడిఉన్న పురుషునిశవం ఆచూకీతెలియడంలేదు.

ఆ శవంపై బట్టలు కూడ లేవు. ముఖం సగం కాలివుండి, గుర్తుతెలియకుండా చేయడానికి యిలా జరిగి ఉంటుందనుకొంటున్నారు. పోలీసులు శవపరీక్షకు పంపారు.

వస్త్రాలధర అధిక పెరుగుదల

కేంద్ర వాణిజ్య పరిశ్రమలమంత్రి ఒప్పుకోలు

కొత్తఢిల్లీ, ఆగస్టు 4

టెక్స్‌టైల్ మిల్లుల్లో పనిచేసేవారి వేతనాల పెరుగుదల ప్రతిధరల పెరుగుదలవల్ల చేయవలసిన హెచ్చింపునకన్నా వస్త్రాల ధరలు చాలా పెంచబడినవని వాణిజ్య పరిశ్రమల మంత్రి, లాల్‌బహద్దూర్ శాస్త్రి నేడు లోకసభలో తెలిపారు

వస్త్రాల ధరల పెరుగుదలపై వలువురు సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ దీనిపై అరగంట చర్చకు తాము అవకాశమిస్తామన్నారు

వాణిజ్యమంత్రి నిత్యానందకనుగో వస్త్రాలధరలుఇంకా పెరుగవని తాము ఆశిస్తున్నామన్నారు ప్రభుత్వం ఎక్కువ ప్రత్తిని దిగుమతి చేస్తున్నదని ఇందువల్ల వస్త్రాలధరలు పెరుగవచ్చునని అభిప్రాయపడినారు. కనుంగో వస్త్రాలధరల పెరుగుదలకు చాలా కారణాలు తోడ్పడినవన్నారు. వస్త్ర పరిశ్రమ ప్రతినిధులు సరసమైన ధరలలో తగినంత వస్త్రాన్ని సరఫరా చేయుటకు తామే ఇచ్చారని వస్త్రం అమ్మకానికి తాము స్వతంత్రం చిల్లర దుకాణాల ఏర్పరచి కొనుగోలుదారుల సౌకర్యార్థం వస్త్రాల ధరల బహిరంగంగా వ్రాసి ఉంచుతామని అన్నారని సూచించారు. చేనేత పారిశ్రామికులకు తగినంత నూలు సహకార సంఘాల ద్వారా సరఫరా చేయబడగలదన్నారు.

ప్రకటన

ఎల్లోరాసిగరెట్ ఖాళీప్యాకెట్ వధకం 1961 ఆగస్టు 16 వ తేదీ సాయింత్రం 5 గంటల నుండి ఉపసంహరింపబడుతుందని ఎల్లరకు తెలియజేస్తున్నాము. పై తేదీవరకు ఖాళీ పెట్టెలు 516, సుల్తాన్ బజారులోని మా హెడ్డాఫీసులో ఇచ్చి సిగరెట్లు తీసుకోవచ్చు. ఆ తేదీ తర్వాత ఎట్టి క్లెయిము అంగీకరింపబడదు.

ది హిందుస్థాన్ టోబాకో అండ్ సిగరెట్ కంపెనీ లిమిటెడ్.
హైదరాబాద్.

భారతదేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి

ప్రభుత్వ విధానాన్నిగూర్చి లోకసభలో ప్రధాని వివరణ

కొత్తఢిల్లీ, ఆగస్టు 4

అణు విద్యుదుత్పత్తి కేంద్రాల ఎక్కడెక్కడస్థాపించాలో భారతప్రభుత్వము ఇంకా ఎట్టి నిర్ణయాన్ని తీసుకోలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

తొలి అణు విద్యుదుత్పత్తి కేంద్రం బొంబాయి, అహ్మదాబాదుల మధ్య ఏర్పరచబడవచ్చని వీరు సూచించారు.

రామేశ్వర్ శాంతియా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వీరు, ఈ విద్యుదుత్పత్తి కేంద్రాలు ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, మద్రాసులందు ఏర్పరచవలెనను ఉద్దేశ్యం ప్రభుత్వానికి కలదని ఎందుకనగా ఈ ప్రదేశాలు బొగ్గుగనులకు దూరముగా ఉన్నాయని చెప్పారు

ప్రస్తుతమువలె ఇతర పద్ధతుల ద్వారా ఉత్పత్తిచేయబడే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఖర్చు చాలా అధికముకావున బ్రిటిషు ప్రభుత్వము అణుశక్తిఉత్పత్తి కేంద్రాల విస్తరణ కార్యక్రమాన్ని మానుకున్న సంగతి భారతప్రభుత్వం గమనించినదా? అని నాథ్‌పాయ్ వేసిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ ప్రభుత్వము ఈ అంశాన్నిగూడా పరిశీలించినదని మరికొన్ని ఇతర అంశాలు గూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని అన్నారు. బ్రిటన్ పరిస్థితులకు భారతదేశ పరిస్థితులకు వైవిధ్యము ఉన్నది. ఇక్కడ మనదేశములో కొన్ని ప్రాంతాలు బొగ్గుగనులకు చాలాదూరముగా ఉన్నాయి. ఇట్టి స్థలాలకు విద్యుదుత్పత్తికై బొగ్గును చేరవేయడముకన్నా అణుశక్తి కేంద్రాల ద్వారా విద్యుదుత్పత్తి తక్కువ వ్యయముతో కూడుకున్నా కావచ్చు తొలుత అణుశక్తి ఉత్పత్తి చౌకగా జరుగకున్నా ముమ్ముందు ఇది చౌకగా ఉత్పత్తి కాగలదని తలచ వచ్చు అని నెహ్రూ వివరించారు.

ప్రొఫెసర్ రంగా:- ప్రభుత్వము మన దేశములో ఒక అణు విద్యుదుత్పాదక కేంద్రము స్థాపించకమునుపే ఈ విధముగా విద్యుత్తు చౌకగా ఉత్పత్తి కాగలదని ఎట్లా నిర్ణయానికి వచ్చిందో తెలుసుకోవచ్చా?

ప్రధాని:- ఆలోచించి విచారించి వివిధ అంచనాల ద్వారా తెల్సుకోవచ్చు

త్యాగి:-ప్రభుత్వము ఈస్కీములో పురోగమించేముందు ఒక్క కేంద్రాన్ని ప్రయోగాత్మకముగా స్థాపించి పరీక్షించగలదా?

నెహ్రూ ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇప్పటివరకు ఒక్క స్టేషన్‌ను మాత్రమే స్థాపించాలని ఇదమిత్థంగా తేల్చబడిందని అన్నారు. అది ఎక్కడ స్థాపించగలదో చెప్పనే చెప్పాను ఈ కేంద్రము పక్రమముగా పనిచేయడానికి నాలుగు సంవత్సరాలు పడుతుంది. ఒక స్టేషన్ పని ప్రారంభించడానికి చాలా కాలము పడుతుంది కావున మిగతా స్టేషన్‌ల స్థాపించే పనిని ఆపడము జరుగదు.

విభూతి మిశ్రా:- బిహార్‌లో ఆటమిక్ స్టేషన్ ఏర్పరచబడగలదా?

సమా:- అక్కడ బొగ్గుగనులు ఉన్నాయి. చౌకగా బొగ్గు లభ్యమవుతుండటం దృష్ట్యా అణువిద్యుత్ కేంద్ర స్థాపన లాభసాటికాదు.

సి. ఆర్. వరసింహం:- మద్రాసు ప్రాంతములో అణువిద్యుత్ కేంద్రం స్థాపించబడగలదా?

సమా:- ఈ కేంద్రాల స్థాపనకుగాను కొన్ని అనుకూల పరిస్థితులు అవసరము అందువల్ల తొలుత ఆయా ప్రాంతాలలో అట్టి అనుకూల అవకాశాలు ఉన్నదీ లేనిదీ విచారించబడుతుంది.

దాద్రా-నాగర్ హవేలీల లీనీకరణ

పెద్ద అడ్డంకులేమీలేవని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 4

దాద్రా-నాగర్ హవేలీలను భారతదేశంలో లీనీకరించుకోడానికి ముఖ్యమైన ఆటంకాలేమీ లేవని నేడులోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

భారతభూగంమీదుగాదాద్రా-నాగర్ హవేలీలకు పోర్చుగీసు ప్రయాణానుమతి కేసులో హేగ్‌కోర్టు తీర్పుపై నేడులోకసభలో ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ నాటోలీనీకరణకు తగునమయము, తగుచర్యకై మాత్రమే చూడాల్సిఉందన్నారు.

పోర్చుగీసు లంకల లీనీకరణను గూర్చి హేగ్‌తీర్పు దృష్ట్యా పోర్చుగల్‌తో పరమతులు కుదుర్చుకుంటున్నారా అన్నప్రశ్నకాయన పోర్చుగీసు ప్రభుత్వంతో మనకు సత్సంబంధాలు లేవన్నారు.

అంతకుమునుపుఒకప్రశ్నకుడిప్యూటీ మంత్రిణి శ్రీమతి మీనన్ జవాబిస్తూ హేగ్‌కోర్టు తీర్పుపూర్తిగా ఇండియాకు అనుకూలముగానే ఉన్నదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌నుండి కేరళబియ్యం కొనుబడి

అనవసరంగా అదనపు ఖర్చు

25 లక్షలున్నట్లు ఆడిట్ నివేదిక

త్రివేంద్రం, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్‌నుండి 1957 నవంబరు 1959 జనవరిలోగా కేరళప్రభుత్వం 67 వేలటన్నుల బియ్యం కొనుగోలు వ్యవహారంలో 25 లక్షల వరకు అనవసరపు అదనపు ఖర్చు జరిగిందని 1960 ఆడిట్ నివేదికలో తెలుపబడినది

1957లో ఒక సారి కొనుబడి విషయంలో న్యాయవిరుద్ధం జరిగి అప్పట్లో ప్రభుత్వం అనవసరంగా లక్ష రూపాయల నష్టానికి గురైనట్లు తెలుపబడి ఉన్నవిషయం పాఠకులెరిగినదే

బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ జన్మదినోత్సవం

నాగపూర్, ఆగస్టు 4: బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ 70వ జన్మదినోత్సవం సందర్భంగా నిన్న నాగ్పూర్ మేయర్ దేశ్‌రాజ్ శ్రీ ప్రకాశను అభినందించారు. ఆ తరువాత గవర్నర్ యిక్కడినుండి బొంబాయి బయలుదేరి వెళ్లారు.

అస్సాం పరిస్థితిపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 4: లోకసభలో అస్సాం పరిస్థితిపై చర్చ జరుగక పోవడానికి ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నేడు విచారాన్ని వ్యక్తపరిచారు.

బాయ్‌కాట్‌చేస్తూ సమితిప్రతినిధి రాల్ఫ్‌బంచ్ "దురాక్రమణదారు" అని షాంబే ప్రకటన

ట్యునిస్, ఆగస్టు 4

యావత్తు ఆఫ్రికా సమైక్యత ముఖ్యాంశం కాబట్టి కటాంగాతోసహా మొత్తం కాంగోనుండి బెల్జియం సేనలు ఆగస్టు 8న తాను లియొపాల్డువిలి చేరేప్పటికి ఉపసంహరింపబడక పోతే తాను "తీవ్ర నిర్దిష్ట చర్యలు" తీసుకుంటానని కాంగో ప్రధాని లుముంబా నేడన్నాడు. కటాంగా ప్రధాని షాంబేనుదేశద్రోహిగా అతడారోపించాడు.

భారతరైల్వేలకు 23న్నరకోట్ల అదనపు ఋణం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భారతరైల్వేలనిమిత్తం అదనముగా 23 న్నరకోట్ల రూపాయల ఋణాన్ని అమెరికా అభివృద్ధి ఋణనిధి వారు ఇవ్వడానికి కామోదించారు.

దీనితో మొత్తం 115 మిలియన్ డాలర్లు భారత రైల్వేలకు లభించగలవన్నమాట.

రైల్వేశాఖ అధ్యక్షుడు శ్రీ కర్నాల్ సింగ్, ఆర్థిక సలహాదారు శ్రీ జగన్నాథన్‌లు నాల్గునాళ్లపాటు వాషింగ్టన్‌లో ఉండి యీ ఋణాన్ని సాధించారు.

అధికార భాషా విషయమై రాష్ట్రపతి ఉత్తర్వు

నెహ్రూ హామీకి భిన్నంగా ఉందని 15 గురు ఎం.పి. ల లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 4

పార్లమెంటులోని ప్రజాసోషలిస్టు, రిపబ్లికన్ స్వతంత్ర పార్టీలకు చెందిన వారు, స్వతంత్రులుమొత్తం 15 మంది ప్రధానినెహ్రూ కొక లేఖ వ్రాస్తూ రాష్ట్రపతి అధికార భాషపై చేసిన ఉత్తర్వు హిందీతరప్రాంతాల ప్రజలకు ప్రధానినెహ్రూ యిచ్చిన హామీప్రకారం లేనందుకు విచారాన్ని వ్యక్తపరిచారు.

ఫలితంగా వివిధభాషలు భాషా ప్రశ్నపై తమ యిష్టమైన విధంగా వ్యవహరించగలవని ఆలేఖలో పేర్కొన్నారు. ఈతీర్మానాలను పార్లమెంటునికై పార్లమెంటులో తనహామీలను ధృవపరుస్తూ ఒక ప్రకటన చేయాలని యీసభ్యులు నెహ్రూను కోరారు.

ఈ మార్పుకాలంలో సుహృద్భావన వాతావరణం లేకపోతే రాష్ట్రపతి మద్రాసు పర్యటనలో ప్రదర్శనలవంటివి తప్పవన్నారు.

ఈలేఖపై సంపత్, శివరాజ్, కృష్ణస్వామి, మహ్మద్ ఇమామ్, బారువా, గైక్వాడ్, కాంబ్లే, జైపాల్ సింగ్, బరూచా ప్రభృతులు సంతకాలు చేశారు.

లోకసభ సభ్యుడైన ఆంగ్లో ఇండియన్ నాయకుడు ఫ్రాంక్ ఆంథోని. (ఎం.పి) ఒక ప్రకటనలో రాష్ట్రపతి ఉత్తర్వు హిందీతరులకు నెహ్రూ యిచ్చినహామీకి భిన్నంగా ఉందన్నారు హోంమంత్రి పంత్ మొన్న పార్లమెంటులో చేసిన ప్రకటనలో కూడ యీవిషయమై మార్పులేనట్టుంటలేదు. 1965 లోగానే పార్లమెంటులో బిల్లు ప్రతిపాదించ బడుతుందని పంత్ అన్నారు. ఆ బిల్లును తేవడానికి జాప్యం చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.

భాగ్యనగర కార్పొరేషన్ మేయర్ శ్రీ దుసాజ్ ప్రతిదినం దారుష్ఫాలోని కాళీమాతకు

మధ్యాహ్నం 2 నుండి 5 వరకు పోజరవుతారు.

కటాంగాకు శనివారము సమితి సేనల్ని పంపడం రాల్ఫ్ బంచ్‌తోతన యీ రాత్రి చర్చల ఫలితంగా విరమించ బడిదని షాంబే ఒక ప్రకటన చేశాడని తాజావార్త వెల్వడింది.

లుముంబా యిక్కడినుండి రబత్ వెళ్ళబోతూ విలేఖరులగోష్ఠిలో ప్రసంగించినప్పుడు మధ్యమధ్య కాంగో అధ్యక్షుడు కసవాబూతో టెలిఫోన్ సంభాషణలుకూడా జరిపాడు. తరువాత లుముంబా మొరాక్కోచేరాడు.

కటాంగా స్వాతంత్ర్యపరిరక్షణకై సాయపడవలసిందిగా అమెరికా బ్రిటన్‌లతోసహా అన్ని స్వతంత్ర రాజ్యాలకూ విజ్ఞప్తిచేస్తూ కటాంగా మంత్రివర్గం నేడు ప్రకటించింది. సమితిసేనల ప్రవేశంవల్ల కటాంగా మరొక హంగరీగా తయారవుతుందని పేర్కొనబడింది. కటాంగా ఆర్థిక మంత్రి కిజ్వే బ్రస్సెల్సులో బెల్జియం అధికారులతో చర్చలుసాగించి, నేడు ఎలిజబెత్ విలీ చేరిన సమితి ప్రతినిధి రాల్ఫ్‌బంచ్‌ను తమప్రభుత్వం దురాక్రమణదారుగా పరిగణించి బాయ్‌కాట్ చేస్తుందనీ నిరాయుధులైన కొందరితో హామర్షెల్డు వచ్చి సమీక్షించడం మంచిదనీ ఒక ప్రకటన చేశాడు.

షాంబేకూడా యీసాయంత్రం ఒకప్రకటనలో రాల్ఫ్‌బంచ్‌ను దురాక్రమణదారుగా పేర్కొన్నాడు. ప్రస్తుతపరిస్థితిని షాంబే కటాంగాలోని బెల్జియం సైన్యాధిపతితోచర్చించాడు. బంచ్‌తో సంభాషణలు జరుపకుండా షాంబే ఆయననుబాయ్‌కాట్‌చేశాడు.

రాల్ఫ్‌బంచ్‌తో బెల్జియన్ సైనికాధికారులు మాత్రం నేడు చర్చలు జరిపారు.

ఎలిజబెత్ విలీ ప్రాంతంలో కొండజాతి తెగలవారు విప్లవం తెచ్చేప్రమాదం ఉందనీ సమితి సేనలు శాల్పులు జరిపితే తమసేనలూ జరపాల్సి వస్తుందనీ అప్పుడు యుద్ధం తప్పదనీ షాంబే పేర్కొన్నాడు.

తానే శ్రీ కృష్ణావతారమని

చెప్పుకుంటూ రాష్ట్రపతిని కలువ ప్రయత్నించినందుకు రాష్ట్రపతి నిలయంవద్ద అరెస్టుఅయిన వ్యక్తి రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విడుదల చేయబడ్డాడు. కాని అతనిపై నిఘా ఉంచబడింది.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున

గొప్పతగ్గింపు అమ్మకం

మీరుకొనే అన్నింటిపైన 10 శాతం ప్రత్యేక తగ్గింపు 4-8-1960 నుండి 15-8-60 వరకు

అధునాతనమైన వస్త్రములకు త్వరపడి వెంటనే దయచేయండి.

డ్రెస్ ల్యాండ్

హైదరాబాదు.
(Bahar)

ఉన్నత విద్యకై 65 మంది విద్యార్థుల విదేశయానం

హైద్రాబాద్, ఆగస్టు 4

శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఉన్నత పదవులకు తగినవారు దొరుకని సమస్య నేడు దేశాన్ని యెదుర్కొంటున్నదనివిద్య. రవాణాల మంత్రి శ్రీ ఎస్. వి. సి. పట్టాభిరామారావు అన్నారు. ఉన్నత విద్యకై అమెరికా, ఇంగ్లండ్ వెళ్ళుతున్న విద్యార్థులకు నీడ్స్కాలు ఇచ్చుటకై బ్రేడ్ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రిట్జ్ హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల సాంకేతిక విజ్ఞానాన్ని బాగా అవగాహన చేసుకొని భారతదేశ ప్రయోజనార్థమయి ఉపయోగించాలన్నారు. వారు తిరిగి వచ్చిన తర్వాత వారికి తగిన ఉద్యోగాలిస్తానని ఆయన హామీ యిచ్చారు. వారు తమ విదేశ పర్యటన కాలంలో మన దేశ నాయకులు యేర్పరచిన సాంప్రదాయ బద్ధంగా మెలగాలని విద్యార్థులను అభ్యర్థించారు. బ్రేడ్ వింగ్ కు చెందిన శ్రీ నగేంద్ర ప్రసాద్ సభికులనాహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 65 మంది విద్యార్థులకంటె అధికంగా విద్యార్జనకై అనతికాలములో విదేశాలకు వెళ్ళనున్నారు.

ఇండియాకు 14 మిలియన్ డాలర్ల ఆస్ట్రియా పరపతి

పదేళ్ళ ఒప్పందం కుదిరిందట

వియన్నా, ఆగస్టు 4

ఆస్ట్రియా పారిశ్రామిక పరికరాలను కొనే నిమిత్తం భారత దేశానికి 14 మిలియన్ డాలర్ల పరపతిని కల్పించడానికి ఆస్ట్రియా అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఆస్ట్రియా బ్యాంకులు, ఆస్ట్రియా ఆర్థిక శాఖ ప్రతినిధులతో ఐరోపాలోని భారత ఆర్థిక వ్యవహారాల కమీషనర్ జనరల్ శ్రీ టి. ఎస్. స్వామినాథన్ జరిపిన సంప్రదింపుల ఫలితంగా 10 ఏళ్ల ఒప్పందంకుదిరింది. ఆస్ట్రియా నుండి లభించే పరికరాలతో ఎలక్ట్రికల్ సామాన్లు, ఉక్కు తయారుచేసే ఫ్యాక్టరీలు ఏర్పరచుకోవచ్చు.

భూమి సంస్కరణల పరిశీలక బృందం

నేడే ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు చేసిన పునర్నిర్మితమయిన భూమి సంస్కరణల పరిశీలకబృందం ప్రథమ సమావేశము న్యూఢిల్లీలో ఆగస్టు 5న జరుగుతుంది. ప్లానింగుమంత్రి శ్రీ జి.ఎల్. నందా సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

కట్టుబడి మొత్తాన్ని తగ్గించి క్రమబద్ధంచేసే నిబంధనలను కట్టుదిట్టంగా అమలుజరపడం, కవులుదారుకు రక్షణ కల్పించే నిబంధనను అమలుజరపడం, నష్ట పరిహారం చెల్లింపునకు కావలసిన ధనాన్ని ఎలా సమకూర్చుకోవాలి అనే దానికి సంబంధించిన సమస్యలు, సమర్థతతో నిర్వహించబడే కమతాలను గరిష్ఠపరిమితుల నుండి మినహాయించడం, కమతాలు చిలుకులుగా చీలిపోకుండా నివారించడానికి సంబంధించిన సమస్యలు మొదలైనఅంశాలు ఈ సమావేశంలో చర్చకు వస్తాయి. ఈ వ్యవసాయ సంస్కరణలో పరిశీలక బృందం లో అనేకమంది పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసనసభ సభ్యులు ఉన్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు, రిజర్వు బ్యాంకు ప్రతినిధులు కూడా ఈ బృందానికి సలహా సహాయాలు అందజేస్తున్నారు.

దేశంలో మోటార్ రవాణా ఉద్యోగులు

సర్వీసు పరిస్థితుల్ని క్రమపరిచే బిల్లు సెలక్టు కమిటీకి

న్యూఢిల్లీ, ఆగస్టు 4

దేశం మొత్తంలోని 2 లక్షలమంది మోటార్ ట్రాన్సుపోర్టు కార్మికుల సర్వీసు పరిస్థితుల్ని క్రమపరిచే బిల్లును లోకసభ నేడు సంయుక్త సెలక్టుకమిటీకి నివేదించినది

ఈ బిల్లును సభలోని అన్ని పార్టీల సభ్యులూ ఆహ్వానించారు. కార్మిక శాఖ ఉపమంత్రి అబిద్ అలీ యీ బిల్లును సెలక్టు కమిటీకి నివేదించాలని ప్రతిపాదిస్తూ యీ బిల్లు శాసనమైతే ప్రభుత్వ ట్రాన్సుపోర్టు సంస్థలలో ఉన్న ఉద్యోగులకు రక్షణ కల్పిస్తుందన్నారు.

కార్యరి సం॥ శ్రావణ శు॥ త్రయోదశి
ప 8-15 పూ పా సా 4-53
రా వ 11-53 మొ: 1-28 వరకు
(శాలివాహన శకము: 14-5-1882)
1960 ఆగస్టు 5 శుక్రవారము

"ఎక్కువ తక్కువ మాటలు నుక్కువములు బందిగీడులొందించుటలుం బెక్కుదన యన్నదమ్ముల దిక్కున నన్నియును సైపఁ దేజము సేయున్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 5

శుక్రవారము

గ్రేటర్ హైద్రాబాదు

హైద్రాబాదు, సికింద్రాబాదు నగర కార్పొరేషన్ల లీనీకరణ జరిగినది. కొన్ని సంవత్సరాలనుండి ఆలోచనలో నున్న యీ సమస్య పరిష్కారమై, ఉభయ కార్పొరేషన్లు కలిసి గ్రేటర్ హైద్రాబాదుగా రూపొందు సంఘటన మొన్న జరుగుట సంతోషకరమైన సంగతి. కొంతమందికి యీ విషయమై అభిప్రాయ భేదాలు ఉండెను. కాని అందరు కలిసి ఒకచోట కూర్చుండి, సమస్యలను సమగ్రముగా చర్చించి, అవగాహన చేసికొనిన తరువాత అందరికి ఆమోదయోగ్యమైన ఒప్పందము కుదిరినది. ఇందుకు ఉభయ నగరాల నాయకులను, కార్పొరేషన్ సభ్యులను ప్రశంసించవలసియున్నది. ఈ ఒప్పందము ప్రకారము యేవిధమైన అభిప్రాయ భేదాలకు అవకాశము లేకుండునట్లుగా, కార్పొరేషన్ కార్య కలాపాలు భవిష్యత్తులో నిర్విఘ్నముగా జరుగగలవని ఆశించుచున్నాము.

ఉభయనగరాల లీనీకరణ ఫలితముగా, యేర్పడిన గ్రేటర్ హైద్రాబాదు నగరము మనదేశములోని మహానగరాలలో అయిదవది. ఈ కార్పొరేషన్ వైశాల్యము సుమారు డెబ్బదియైదు చదరపుమైళ్ళు మరియు జనాభా పదునైదు లక్షలు. అంతేగాక భౌగోళికముగా హైద్రాబాదు నగరము మన దేశమునకు కేంద్రమై యున్నది. హైద్రాబాదు నగరానికి కొన్ని నూర్ల సంవత్సరాల చరిత్రకలదు; హైద్రాబాదులో భారతదేశము యొక్క క్లుప్త స్వరూపము మనకు గోచరించుచున్నది. ఈ విధముగా అనేక విశిష్టతలు కలిగియున్న యీ నగరము ఒక సుందర నగరముగా అభివృద్ధి పొందగల అపారమైన అవకాశాలు కలవు. రెండు కార్పొరేషన్ల లీనీకరణ యొక్క ముఖ్యోద్దేశము యీ అభివృద్ధి సమర్థవంతముగా జరుగవలెననునదియే. అందుచేత, యీ విషయమై ప్రత్యేక శ్రద్ధతో కృషి జేయవలసిన బాధ్యత కార్పొరేషన్ సభ్యులదీ కలదు. ఇందుకు ప్రభుత్వ సహకారము సంపూర్ణముగా లభించ గలదని ఆశించవచ్చును.

గ్రేటర్ హైద్రాబాదు అభివృద్ధి సందర్భములోగమనించవలసిన అంశాలు అనేకము కలవు. ఈనాటికిని మురికివేటలు యీ నగరములో యెన్నియో కనుపించుచున్నవి. ఈ మురికి వేటలను పరిశుభ్రపరచి అభివృద్ధి చేయవలసి యుండును. అందుకు కావలసిన సమస్త సదుపాయాలను కలుగజేయవలసి యుండును. గృహ సమస్య యీనాడు నగరములో చాల క్లిష్టమైనదిగా నున్నది. ప్రభుత్వము యేర్పాటు గావించిన భిన్న యే జన్సీల సహకారముతో కార్పొరేషన్ యీ విషయమై శ్రద్ధ తీసికొన వలసియుండును. నగర పరిశుభ్రత, ఆరోగ్యము మొదలైన యితర సౌకర్యాలను కలిగించవలసిన అవశ్యకత యెంతయోకలదు. గడచిన మూడు సంవత్సరాలలో పెరిగిన జనాభా దృష్ట్యా యీ సమస్యా పరిష్కారానికి కృషిచేయవలసియుండును. నగరాభివృద్ధికి కేంద్రమునుండి గూడ తగుసహాయము లభించగలదని ఆశించవచ్చును.

కార్పొరేషన్లో పరిపాలనా సామర్థ్యమును అభివృద్ధి చేయవలసిన అవసరముకూడ కలదు. పౌరులకు కావలసిన పనులు సకాలములో జరుగు యేర్పాటులను సంతృప్తికరముగా చేయవలసి యుండును. గడచిన కొన్ని సంవత్సరాలలో అధికారములో నుండిన కాంగ్రెస్ పక్షము నగరాభివృద్ధి కొరకు గావించిన కృషి ప్రశంసనీయమైయున్నది. ఈసారి గూడ కార్పొరేషన్లో కాంగ్రెస్ పక్షము అధికారమునకు వచ్చుట మంచిదావహము. ఈ విధముగా ప్రజలు తమయందుంచిన విశ్వాసమునకు అనుగుణముగా కాంగ్రెస్ సభ్యులు తమ కర్తవ్య నిర్వహణ గావించ గలరని విశ్వసించుచున్నాము. గ్రేటర్ హైద్రాబాదు కార్పొరేషన్ సభ్యులను, మేయర్ గా యెన్నికైన శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ గారిని, డిప్యూటి మేయర్ శ్రీ రామారావు డోకే గారిని మేము హృదయ పూర్వకముగా అభినందించుచున్నాము.

ప్రపంచమంతటిలో పెద్ద అణుశక్తి కేంద్రం

బ్రిటన్‌లో నిర్మించే యత్నం

లండన్, ఆగస్టు 4

ప్రపంచమంతటిలో పెద్ద అణుశక్తి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం పౌ॥ 5 కోట్లూ-పౌ॥ 6 కోట్లఖర్చుతో నిర్మించే పని కంట్రాక్టును అణుశక్తి ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం సంస్థలకు బ్రిటన్ సెంట్రల్ ఎలెక్ట్రిసిటీ జెనరేటింగ్ బోర్డు ఇచ్చినదని లండన్‌లో ప్రకటితమైనది.

ఆగ్నేయ ఇంగ్లండ్‌లోని డుంగెనెస్‌లో యీ కేంద్రాన్ని నిర్మించుతారు 550 ఎమ్.డబ్ల్యు. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది. బ్రిటన్‌లో ఇటువంటి కేంద్రాలలో ఇది ఆరవది. న్యూక్లియర్ పవర్ గ్రూప్‌కు ఈ కంట్రాక్టు ఇచ్చారు. ఆసంస్థ జనవరిలో ఏర్పడినది.

క్షయవ్యాధి నిర్మూలన కృషి

బ్రిటన్, భారత దేశాలమధ్య సహకారం

లండన్, ఆగస్టు 4

తక్కువ ఖర్చుతో బాగా క్షయ వ్యాధిని నయంచేసే విషయమై భారత దేశంలో జరుగుతున్న పరిశోధనలు బ్రిటన్‌లోనూ, ఉష్ణమండల దేశాలలోనూ కూడా యీ వ్యాధిని అదుపులో పెట్టడానికి ఉపయోగపడే అవకాశం ఉన్నదని బ్రిటన్ వైద్య పరిశోధనల మండలి ప్రకటించింది. మదరాసులో 1956లోఏర్పాటైన "కెమోథరపీ" పరిశోధన కేంద్రంతో యీ కృషిలో బ్రిటిష్ వైద్య పరిశోధనల మండలి తాలూకు క్షయవ్యాధి పరిశోధనల విభాగం సహకరించుతోంది.

1962 ఫిబ్రవరి నెల తూర్పు దేశాలకు అరిష్టదాయకమా?

కాటుకాలు, యుద్ధాలు సంభవించగల అష్టగ్రహకూటమి ఏర్పడ నున్నదట

హైద్రాబాద్, ఆగస్టు 4

ప్లవనామ సంవత్సర పుష్య బహుళ త్రయోదశి వెళ్ళగా చతుర్దశి శనివారము రోజున (.-2-1962) పగలు మూడు గంటల నాలుగు నిముషములకు రాహు గ్రహము తప్ప మిగిలిన ఎనిమిది గ్రహములును మకర రాశియందు చేరగలవనీ ఈకూటము రెండు రోజుల మూడుగంటల నలుబది నిముషముల కాలమువరకు అనగా సోమవారము (5-2-60) సాయంకాలము ఆరుగంటల నలుబది నాలుగు నిముషములవరకు ఉండగలదనీ ఆరోజుల్లో ప్రజలకు రాజులకు (ప్రభుత్వాలకు)అరిష్టా లేర్పడి తూర్పు దేశాలకు పీడ, హానీ సంభవించే అవకాశాలున్నవనీ యుద్ధములు కూడా జరుగగలవనీ శ్రీ పుచ్చా సుబ్రహ్మణ్యశాస్త్రి మాకొక లేఖ వ్రాస్తూ వివరించారు.

గురువు 4-2-61, కేతువు 30-10-61, శని 2.-11-61. బుధుడు 1-1-62 ల్లో మకరరాశిలో చేరుతారట. రవి 14-1-62 (పంచగ్రహ కూటము), శుక్రుడు 17-1-62 (షడ్గ్రహ కూటము), కుజుడు 23-1-62 (సప్తగ్రహ కూటము), చంద్రుడు 3-2-62 (అష్టగ్రహ కూటము) చేరుట ద్వారా అయా కూటములు సంభవించగలవని శ్రీశాస్త్రి ఉదాహరించారు.

3-2-62 మొదలు 5-2-62 తేదీ సాయంకాలము 6-44 గంటల వరకు మకరరాశియందు ఎనిమిదిగ్రహములు కలసి యుండును. ఆటుతరువాత ముందుగా చంద్రుడు మకరమునుండి తొలుగును. అందువలన 5-2-62 తేదీ మొదలు 12-2-62 వరకు ఏడు గ్రహములును, సూర్యుడు మకరము నుండి తొలగుటచేత 12-2-62 మొదలు 18-2-62 వరకు ఆరు గ్రహములును, గురువు మకరమునుండి తొలగుటచే 18-2-62 మొదలు 20-2-62 వరకు అయిదు గ్రహములును కలసియుండును.

అష్టగ్రహకూటమి ఫలము

శ్రీ పుచ్చా సుబ్రహ్మణ్యశాస్త్రి ఇలా వ్రాశారు:

"ఈ సమయమున గురు, శుక్రులు అస్తమించియున్నారు. గురునకు నీచ పట్టినది. కుజుడు ఉచ్చలో నున్నాడు. మకరము శనికి స్వస్థానము. అష్టగ్రహ కూటమి ప్రారంభము రోజున శని త్రయోదశి మరునాడు. అమావాస్య, ఆదివారము, అర్ధోదయపర్వకాలము. శని, కుజ, రవి, కేతువులు నలుగురు పాపగ్రహములు బలవంతులుగా నున్నారు. చంద్రుడు రవితోజేరుట వలనను, బుధుడు పాపగ్రహ యుతుడయినందునను ఈ ఉభయులునుకూడ శుభగ్రహములుకాకపోయిరి. ఇత్యాది కారణములవలన 14-1-62 తేదీ మొదలు 20-2-62 తేదీవరకు అరిష్ట కాలముగాను అందులో 4-2-62 తేదీ చాలా ప్రమాదకరమయిన కాలముగాను కొందరు పండితులు వెల్లడించుచున్నారు.

ఆ రోజులలో ప్రజలకును, రాజులకును అనేక అరిష్టములు చెప్పబడినవి. తూర్పుదేశపు రాజుకు పీడ, హానికలుగునని చెప్పబడినది. యుద్ధములు కలుగుననికూడ కలదు. అయితే అంశలు మొదలయిన వానిని పరిశీలించిన కొన్ని పరిహారములు ఉండకపోవు. ఏమైనను ఎనిమిది గ్రహములు ఒకరాశిలో చేరుట దేశారిష్ట దాయకమని అనుకొనవలసియే యున్నది.

61 సంవత్సరముల క్రిందట వికారి నామ సంవత్సరమున వృశ్చికరాశిలో ఏడు గ్రహములు చేరియుండెను చంద్రుడు మాత్రము అందు లేడు. ఆరోజులలో జ్వరము, వ్యాధులు మొదలయిన అరిష్టములు దేశమున సంభవించినటుల ప్రతీతికలదు

దైవసంబంధమైన చట్టమును సవరించుటకుగాని, ఆమలు జరుగుకుండునటుల అడ్డుపెట్టుటకు గాని ఎవరికిని సాధ్యము కానేరదు. అందువలన ఆ దైవమునే ఆరాధించిన ఎడల కొంత వరకు ఉపశాంతి కలుగగలదు. కాబట్టి ఆరోజులలో నయినను లోక కల్యాణముకొరకు దైవమును ఆరాధించుటయే ముఖ్యకర్తవ్యము. అంతకుమించి చేయునదికూడ ఏమియునుండదు గోచారము అనుకూలముగా లేని రాసులవారు యథా విధిగ నవగ్రహశాంతిని చేసుకొనుట చాలా అవసరము".

సింధు కాంగ్రెసు కార్యకర్తల సమితి ప్రతినిధివర్గం రాష్ట్రపతి నిలయములో డా॥ రాజేంద్రప్రసాద్‌నుకలసి సింధీని భారతజాతీయభాషలలో చేర్చవలసిందని కోరుతూ మెమొరాండంను సమర్పించారు.

రసాయనిక ఎరువుల పంపిణీలో లోపాలు

సరిదిద్దుటకు తగుచర్యలు తీసుకొన్నందుకు హర్షం

చీరాల, ఆగస్టు 4

రసాయనికపు ఎరువుల పంపకంలో జిల్లాలోగతసంవత్సరం జరిగినలోపములను సరిదిద్దుటకై జిల్లా మార్కెటింగు సొసైటీ నుండి జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల ఆధ్వర్యమున ప్రాథమిక సహకార సంఘాలద్వారా పంపకము చేయించుటకు ప్రభుత్వము నిర్ణయించినందుకు తమ హర్షాన్ని ప్రకటిస్తూ, ఈ రోజు యిచ్చట సొసైటీ ఆఫీసులో జరిగిన చీరాలకోఆపరేటివ్ మార్కెటింగుసొసైటీ డైరెక్టర్లబోర్డు ఒకతీర్మానంలో ప్రభుత్వాన్ని అభినందించినది సంఘాధ్యక్షులు శ్రీ గోరంట్ల లింగయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, తమ డైరెక్టరు, కార్యదర్శి పదవికి యిచ్చిన రాజీనామాను అంగీకరిస్తూ వారు యీ సంఘానికి చేసిన సేవకు కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ స్థానములో శ్రీ గొట్టిపాటి ఆనందరావు కార్యదర్శిగాను, శ్రీ స్వర్ణ రామకృష్ణయ్యను డైరెక్టరుగాను కోఆప్టు చేసుకొంటూ మరొక తీర్మానం చేశారు.

నల్లగొండ తాలూకాలో పంటలకు నష్టము

నల్లగొండ, ఆగస్టు 4

నల్లగొండ తాలూకాలోని కొన్ని కొన్ని గ్రామాలలో పునాస, మాగి, వేరుశనగ పంటలచేలపైబొంతపురుగు అనే క్రిమిజాతి విజృంభించుటవలన చాలా నష్టము అవుతున్నట్లు తెలియుచున్నది. దీనికి తోడుగా కొన్ని గ్రామాలలో వర్షాభావం వలన కూడా పంటచేలకు నష్టము వాటిల్లుతున్నది.

నారాయణపురం పంచాయతీ సమితిలో మహిళాభ్యుదయ కార్యక్రమము

నల్లగొండ తాలూకా నారాయణపురం పంచాయతీ సమితి మునుగోడు ప్రాంతం గ్రామసేవిక కుమారి డి. రాజమణి చండూరులో మహిళామండలి ఏర్పాటుచేసిన సందర్భముగా కార్యనిర్వాహకమునకు ఈ క్రింది వారు ఎన్నికైనట్లు ప్రకటింపబడినది:

అధ్యక్షురాలు: శ్రీమతి టి. సోమమ్మ, ఉపాధ్యక్షురాలు: కె. జయమ్మ, కార్యదర్శిని: సి.వి నాగమణి: గ్రామలక్ష్మి. హెచ్. జయమ్మ

సభ్యురాండ్రు: శ్రీమతి అక్కరునిసాబేగం, జయమ్మ, నాగమణి, కమల, జయమ్మ, కోటమ్మ, మల్లమ్మ, మంగమ్మ, సుశీల, మణమ్మ, లక్ష్మి, వి కోటమ్మ, కె. కమల, అండమ్మ, లలిత, సక్కుబాయి, బాలనర్సమ్మ. పలివెల గ్రామంలో మహిళామండలి యీ క్రిందివారితో నెలకొల్పబడింది. అధ్యక్షురాలు: ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలు: పిచ్చమ్మ, కార్యదర్శిని: ఎస్. పుష్పలత, కోశాధికారిణి. ఎం. లక్ష్మి.

జనంపల్లి గ్రామములో రాత్రి వయోజన పాఠశాల ప్రారంభము

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకాలోని జనంపల్లి గ్రామంలో రాత్రి వయోజన పాఠశాలకు మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గోదాసు పుల్లయ్య ప్రారంభోత్సవము జరిపారు. ఈ సందర్భములో ఒక సమావేశం డా॥ కె. సుబ్బారెడ్డి అధ్యక్షతలో జరిగినది. సమావేశములో శ్రీ కె. లక్ష్మీనర్సింహారెడ్డి (ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు) విద్యను గురించి ప్రసంగించిన తదుపరి జిల్లా కాంగ్రెసు సభ్యులు శ్రీ రామనోహర్ కృతజ్ఞతలతో సభముగిసినది.

నల్లగొండ నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికలు

1-8-60 తేదీనాడు నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు జరిగి ఈ క్రిందివారు ఎన్నికైనట్లు ప్రకటించబడినది అధ్యక్షులు: ఎస్. ఫర్ కుందా హుసేన్ (బి.ఎస్.సి. రెండవసం॥),ఉపాధ్యక్షులు: బి. అచ్యుతరెడ్డి (బి. ఎస్.సి. రెండవ సం॥) కార్యదర్శి: సి. మల్లారెడ్డి(బి ఎ. మొదటి సం॥). ఉపకార్యదర్శి: రుక్మారెడ్డి (పి.యు.సి.), భాషాకార్యదర్శి: చంద్రమౌళి.

(మా వి)

వినోబాభావే గ్రహించవలసిన విషయాలు చాలా ఉన్నాయి

వారి భూదానోద్యమం జయప్రద మౌతుందనే నమ్మకం తనకులేదని మంత్రి శ్రీ మాలవ్యా

సంక్షోభ రాజ్యమన్నందుకు తీవ్రవిమర్శ

భోపాల్, ఆగస్టు 4

భారతదేశం సంక్షేమరాజ్యం కాదనీ, సంక్షోభ రాజ్యమనీ ఆచార్య వినోబాభావే యిటీవల చెప్పిన అంశాలను కేంద్ర చమురు గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా తీవ్రంగా విమర్శించారు.

నేడిక్కడ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ జీవిత సత్యాలకు చాలదూరంగా వినోబా ఉంటున్నారన్నారు. దేశసంక్షేమానికి రాత్రింబవళ్ళు శ్రమిస్తున్న పాలకులనుండి ఆచార్య వినోబాభావే నేర్చుకోవలసింది చాలా ఉందని ఆయనన్నారు.

భూదానోద్యమం చాల క్లిష్టమైనదనీ దాని భవిష్యత్తు మనం అనుకొనేటంత బాగా ఉండదనీ మాలవ్యా అన్నారు.

ఈ భూదాన ఫిలాసఫీ తప్ప కేవలం వేడుకోవడం వలన అలాంటి పెద్ద సమస్య పరిష్కారం కాదన్నారు.

బందిపోటు దొంగల ప్రాంతాలలో పర్యటిస్తూ వినోబా పోలీసులపై చేసినవిమర్శలుదురదృష్టకరమన్నారు. వినోబా పర్యటనవలన బందిపోటు దొంగతనాలేవీ తగ్గలేదన్నారు.

(పి. టి. ఐ.)

ఆయుర్వేద మహామండలికార్యవర్గం

ఆగస్టు 7న సమావేశం

విజయవాడ, ఆగస్టు 4

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యనిర్వాహకవర్గ, స్థాయి సమితి సభలు 7-8-1960వ తేదీ ఉదయము విజయవాడ గాంధీనగరంలో గల శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయములో జరుగునని, నాటి మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసరుగా పనిచేసి పదవీ విరమణచేసిన ఆయుర్వేదాచార్య, డాక్టరు ములుగు విశ్వేశ్వరశాస్త్రి సన్మానసభ జరుగునని మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ వ్రాయుచున్నారు. (ఒ వి.)

స్వామి శాంతానంద హైదాబాద్‌కు రాక

హైద్రాబాద్, ఆగస్టు 4

బృందావన్‌కు చెందిన యోగి స్వామి శాంతానంద్ కొన్ని రోజులపాటు హైద్రాబాదులో గడిపే నిమిత్తము నేటి ఉదయము యిక్కడికి వచ్చి గవర్నర్ అతిథిగా రాజభవనులో ఉంటున్నారు.

టర్కీ సైన్యంలో 23న అధికారుల రిటైర్మెంట్

యువకులకు ప్రోత్సాహం కల్పించే సంకల్పంతో

అంకారా, ఆగస్టు 4

టర్కీ సైన్యాన్ని ఉత్సాహవంతులగు యువకులతో నింపివేయడానికై తనతోపాటు 285 మంది జనరల్‌లు అడ్మిరల్‌లు టర్కీ సైన్యం నుండి రిటైరయినారని టర్కిష్ రక్షణ మంత్రి, జనరల్ ఫహరీ ఆజ్‌డిలెక్ తెలిపారు.

పత్రికా సమావేశంలో మాట్లాడుతూ జనరల్ ఆజ్డిలెక్ పై విషయాన్ని వెల్లడిచేశారు. రక్షణమంత్రి కాకపూర్వం వీరుఇస్తాంబుల్ మార్షల్ లా కమాండర్‌గా పనిచేశారు. మే 27న జరిగిన విప్లవం తర్వాత సైన్యంనుండి రిటైరయినతొలిప్రధాన అధికారి వీరే. రిటైరయిన అధికారుల స్థానే యువకులు నియమింపబడగలరని వీరన్నారు.

టర్కీ రాజ్యాధిపతి జనరల్ గమాల్ గుర్పుల్ జనరల్‌గానే వ్యవహరిస్తారు. టర్కీ పదాతి దళాల కమాండర్ జనరల్ సెల్ డెట్‌సునే సాయుధదళాల ప్రధానాధికారిగా నియమితులయినారు.

సరిహద్దులో దొంగవ్యాపారం

పాకిస్తానీ ముఠాతో భారత సరిహద్దు పోలీసుల ఘర్షణ

రాజకోట్, ఆగస్టు 4

కచ్ వాయవ్యకోస్తాలోని నారాయణ సరోవర్ ప్రాంతంలో ప్రవేశించుటకు అరుగురు పాకిస్తానీ దొంగ వ్యాపారస్తులుప్రయత్నించగా భారత సరిహద్దు పోలీసువారిని ఎదిర్చినది. దీనిపై ఆ పాకిస్తానీయులు కాల్పుల జరిపారు. ఈ సంఘటన జూలై 31వ తేదీ అర్ధరాత్రి జరిగినది. అయితే ఉభయపక్షాలలో ఎవరూ గాయపడటం లేక మరణించడం జరుగలేదు.

భారతదేశంలోని ఫ్రెంచిసంస్థలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ఫ్రెంచి సంస్థలకు సుప్రీంకోర్టు అధికారాన్ని విస్తరింపజేసే ప్రతిపాదన భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని అవసరమైనచర్య తీసుకొనబడగలదని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోకసభలో తెలిపినది.

కేంద్ర సిబ్బంది సమ్మె పరిస్థితిపై చర్చ

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సమావేశంలో

న్యూఢిల్లీ, ఆగస్టు 4

కేంద్రసిబ్బంది సమ్మెలో పాల్గొన్న వారి విషయమై ప్రభుత్వ విధానాన్ని గురించి పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గము నేడిక్కడ సమావేశమై చర్చించినది.

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పంత్, కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమ్మె విషయమై ప్రభుత్వము తీసుకొన్న చర్యల్ని వివరించారు.

సమ్మె నాయకులుగా వ్యవహరించి హింసా చర్యలకు దిగినవారిపై కఠినమైన చర్యలు గైకొనాలని కొందరు సభ్యులు సూచించారు.

ప్రతి గురువారము కార్య వర్గ సమావేశము జరగాలనీ, ప్రతి శుక్రవారము పార్టీ సమావేశము జరగాలనీ నిర్ణయించబడింది.

ఢిల్లీలో కళ్యాణ కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

నాల్గవ తరగతి సిబ్బంది భార్యలు తీరిక సమయాలలో అల్లిక, కుట్టు పనులద్వారా నాలుగు డబ్బులు సంపాదించుకునేందుకు వీలు కల్పించేమరొక కళ్యాణ కేంద్రాన్ని యిక్కడ నిన్న ప్రారంభించారు.

ఇది యిరవై రెండవ కళ్యాణ కేంద్రము. దీనికి రైల్వేశాఖ ఉపమంత్రి, శ్రీ ఎస్. వి. రామస్వామి ప్రారంభోత్సవము జరిపారు.

దేశీయాంగ మంత్రిత్వశాఖ ఆధ్వర్యము క్రింద వున్న సిబ్బంది సంక్షేమ వ్యవస్థ యీ కళ్యాణ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది.

రిజర్వు బ్యాంకులో షెడ్యూల్డు బ్యాంకుల డిపాజిట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

1960 మార్చి 11వ తేదీ తర్వాత పెరిగిన డిమాండు, టైం రుణాలలో నూటికి 25 వంతున ప్రతి షెడ్యూల్డు బ్యాంకు డిపాజిటు కట్టాలని రిజర్వు బ్యాంకు లోగడ ఆదేశించి ఉందనీ కాగా 1960 మే 6 వ తేదీనుంచి ఆ శాతాన్ని 50కి పెంచడం జరిగిందనీ, ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరినిన్హా లోకసభలో శ్రీ హెంబారు వా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

బ్యాంకులు అతిగా రుణాలు ఇవ్వకుండా అరికట్టడంకోసం యీ అదనపు రిజర్వుల పద్ధతి ఏర్పాటు చేయబడిందనీ ఇందువల్ల డబ్బు సరఫరా హెచ్చడం, తద్వారా ధరలుపెరగడం కొంతవరకూ తగ్గుతుందనీ ఉపమంత్రి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పబ్లిక్ వర్క్సు శాఖ

టెండరు ప్రకటన

పబ్లిక్ వర్క్సు శాఖలో నమోదు కాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి మరియు సుప్రసిద్ధ సంస్థలనుంచి సీలువేయబడిన టెండర్లను ఈ క్రింద నుదహరించబడిన పనికి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం వుజ్జాయింపు	ప్రథమ ధరావతు సొమ్ము	కంట్రాక్టు విధము	టెండరు పత్రముల యొక్కధర
(1)	ఆంధ్రప్రదేశ్ సంస్థానమునందు హైద్రాబాదు నగరములో బషీర్‌బాగ్‌వద్ద ఫతేమైదాన్ స్టేడియముకొరకు ఉద్దేశించబడిన పవిల్యనును (బేసుమెంటు మొదటి మరియు రెండవ అంతస్తులు కల్గి, పునాదిపని లేకుండ) నిర్మించుటకు.	రూ. 2,78,000/-	రూ 6,950/-	పీసువర్కు (కె 2)	రూ. న.పై. 16.92

గమనిక

(1) టెండర్లను తేది 8-9-1960 న సాయంకాలము 3-30 గంటలవరకు తీసుకొనబడును. మరియు అదేరోజు సాయంకాలము 4-00 గంటలకు ఈ దిగువ సంతకంచేసిన అధికారిచే విప్పబడును.

(2) టెండరు పత్రములను షెడ్యూలురేట్లు స్పెసిఫికేషనులతోసహా కార్యాలయము పనిచేయు సమయములందు తేది 25 ఆగస్టు 1960 నుంచి 5 సెప్టెంబర్ 1960 వరకు పై వివరింపబడిన టెండరు పత్రముల ధరను చెల్లించినచో అమ్మబడును.

(3) ఆదాయపుపన్నును పూర్తిగాకట్టినట్లు పథకములను అందజేయగల కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లను పై పనికి వంప నర్హత కలదు.

(4) ఒప్పందం పత్రముపై సంతకముచేసిన తేదీనుండి, 12 నెలలలోగా పనినంతా పూర్తిచేయవలెను. (ఒప్పందం పత్రముపై సంతకంచేసిన తేదీని మార్కాట్ చేసిన తేదీగా పరిగణింప బడును)

(5) పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను.

(6) కంట్రాక్టర్లకు టెండరుపత్రములను తపాలద్వార పొందగల కోరిక యున్నచో వారు తమ కోరిక పత్రములతోసహా టెండరు పత్రముల యొక్క ధర

దివాన్ దేవిడీవద్ద వేలం అమ్మకము

1960 ఆగస్టు 7 వ తేదీ ఆదివారము ఉ॥ 10-00 గం॥

హైద్రాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, మేనేజింగ్ ఏజంట్ల ఉత్తరువు ప్రకారము.

ట్రయిలర్‌తో ట్రాక్టరు; లెవర్‌లెట్ మరియు డాడ్జు మోటార్ లారీలు, రెడ్‌ఫోర్డు టాండర్, జి ఇ సి జనరేటర్, "ఒనాన్" ట్రాలీ కాబర్ను ఇంజన్, పంపుతో జనరేటరు, స్టాండ్ మరియు స్టాఫ్‌తో థిడోలైట్; ఆటోమాటిక్ గ్రైండర్సు వెల్డింగ్ రాడ్లు, లెవెలింగ్ పరికరములు, మనిలా రోప్ హోస్ పైపు లారీలు మరియు లీపుల భాగములు, ఎయిర్ హోస్ పైపు 1", జి. ఐ. పైపు మరియు చాల యితర ఉపయోగకర వస్తువులు, దేవిడీలయొక్క తీసివేయబడినట్టి నిర్మాణపు వస్తువులు, కట్టడాలములు, రాఫ్‌టర్లు, తలుపులు, కిటికీలు, పెద్ద సైజులో ఇనుప తలుపులు, గర్డరులు. మంగళూరు పెంకులు మరియు చాల యితర నిర్మాణపు వస్తువులు, బియ్యపుమిల్లు పరికరములు, ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు, ఇంగ్లీషు టైప్‌రైటరు, గృహ నిర్మాణమునకు పనికివచ్చు అనేక ఉపయోగకరమైన వస్తువులు గలవు.

ఆగస్టు 6 వ తేదీ శనివారము తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్.

ఫోన్. నెం. (5111)

యువతీ యువకులు కావలెను

ప్రఖ్యాత దర్శకునిచే తయారుచేయబడు భారతీయ చిత్రములో ప్రముఖపాత్రల నిర్వహించుటకు యువతీయువకులు కావలెను. అనుభవజ్ఞులకు సదవకాశము. ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో ఇంటర్‌వ్యూ, వ్యక్తిగత సిఫారుసులేవు. ఎంపిక తరువాత రెండు సంవత్సరముల కంట్రాక్టు అవసరము.

వ్రాయండి:
SCREENART PRODUCTIONS
(Producers & Distributors)
Gopalnagar, Amritsar.

మెసర్స్ జ్యోతి కలర్ ఎమాగ్ లిమిటెడ్ వారు తమ జ్యోతి ఎలక్ట్రిక్ మోటార్సు మరియు జ్యోతి కలర్-ఎమాగ్ మోటార్ కంట్రోల్ గేర్ (స్టార్టర్సు) కు ఆంధ్ర ప్రదేశ్‌లోని హైద్రాబాద్ మరియు తొమ్మిది జిల్లాలలోను మెసర్స్ ఇండియన్ కమర్షియల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, కర్బలామైదాన్, మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాదు (ఆం. ప్ర.) వారిని డిస్ట్రిబ్యూటర్లుగా నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నారు.

జ్యోతి కలర్-ఎమాగ్ లిమిటెడ్., బరోడా-3.

4 వ సంయుక్త వారము

భార్గవీ ఫిలిమ్స్

దేవాంతకుడు



తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, యన్. వి. రంగారావు, కె. వి. ఎస్. శర్మ, హేమలత, కాంతారావు, పి. వి. సుబ్బారావు, వంగర, పేకేటి.

దీపక్ హైద్రాబాద్ & మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు మార్కండేయ- వరంగల్. అశోక్ - నిజామాబాద్.

(Nima) —ఈస్టు ఇండియా విడుదల.

3 వ మహత్తరవారము.

అసమాన అపరాధపరిశోధక చిత్రము.

నియోలైట్ ఫిలిమ్స్

పోలీస్ డిటెక్టివ్

తా: శ్యామ, సుదీష్, డేవిడ్, హెలన్, భగవాన్, పెద్రో (పెంపుడుకోతి)

దర్శకత్వం: నానాభాయిభట్. సంగీతం: చిత్రగుప్త.

లిబర్టీ - హైద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు విజయ టాకీస్ - హన్మకొండ.

(Trupix) —శ్రీ సినీకార్పొరేషన్ విడుదల

వాతావరణ వార్తలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఆగస్టు 4

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

నానకరాలు	70-0-0 78-0-0
గర్కలు	59-0-0 62-0-0
పాలకుర్కలు	66-0-0 68-0-0
24 నంబర్లు	74-0-0 77-0-0
బంగారుతీగెలు	70-0-0 75-0-0
గుజ్జులు	68-0-0 70-8-0
గొట్టెబియ్యం	59-0-0 60-0-0
కుసుమబియ్యం	66-0-0 67-0-0
దొడ్డు బియ్యం	62-0-0 64-0-0
నెంబర్లు కొ॥	65-0-0 67-0-0
సాంబర్లు పా॥	
కొత్తసాంబర్లు	78-0-0 80-0-0
మాకలు	40-0-0 49-0-0
వరంగల్ సాం. పా॥	
బన్సీగోధుమలు	72-0-0 76-0-0
కుస్మలు	63-0-0 67-0-0
కందులుపెద్దవి కొ॥	82 8-0 86 0-0
కందులుచిన్నవి కొ॥	47-0-0 50-0-0
మినుములు	58-0-0 66 8-0
పెసలు	48-8-0 49-8-0
తెల్లజొన్నలు	54-0-0 64-8-0
పెసళ్ళు కొ॥	48-0-0 58-0-0
తెల్లజొన్నలు	49-0-0 52-0-0
పచ్చజొన్నలు	46-0-0 47-0-0
మిరపకాయలు	220-0-0 270-0-0
పసుపు	125-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొ॥	12-0-0 15-4-0
చింతపండు కొ॥	75-0-0 108-0-0
నల్లవులవలు	39-8-0 40-8-0
తెల్లనువ్వులు	131-0-0 145-0-0
నల్లలు	45-0-0 46-4-0
పెద్ద కందిపప్పు	6-0-0 78-0-0
చిన్న కందిపప్పు	65-0-0 68-0-0
శెనగపప్పు	60-0-0 61-0-0
పెసరపప్పు	71-0-0 75-0-0
మినుపపప్పు	75-0-0 78-0-0
అముదాలు	73-0-0 77-0-0
లంకపిండి	51-0-0 52-0-0
ఇలాతికాయ చి॥	75-0-0 80-0-0
యెర్రనువ్వులు	117-0-0 123-0-0
గబొబ్బర్లు	51-0-0 53-0-0
(12 శేర్ల మణుగు)	
అల్లం	10-0-0 10-8-0
యెల్లిగడ్డ	4-0-0 6-0-0
పల్కునూనె	21-12-0 21-14-0
ఆలుగడ్డ	4-12-0 5-8-0
(16 శేర్ల మణుగు)	
ధనియాలు	18-0-0 20-12-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము గిట్టినవరుకులు పంప వచ్చును; తెప్పించుకో వచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఆగస్టు 3

బంగారం	152-4-0
అశోక్ చీఫ్	152-8-0
సవర్	88-0-0
వెండి 100 తు॥	221-8-0
చిల్లర తు॥ 1 కి	2-4-0

దేశవాళీ పొగాకు వ్యాపారుల సంఘం

విజయవాడ, ఆగస్టు 4

విజయవాడ దేశవాళీ పొగాకు వర్తకుల సంఘ కార్యవర్గం గత నెల చివరిరోజున జరిగిన 8 వ వార్షికోత్సవసభలో ఎన్నుకోబడింది. శ్రీ జూలూరు వెంకట నారాయణ అధ్యక్షతవహించిరి. శ్రీయుతులు రాచూరి పేరయ్య ఉపాధ్యక్షులుగానూ, కృష్ణం శెట్టి రామనాథం కార్యదర్శిగానూ, శ్రీ పల్లారి అప్పారావు సహాయ కార్యదర్శిగానూ, శ్రీ తూనుగుంట్ల రామనాథం సహాయ కార్యదర్శిగాను ఎన్నికైరి.

మరి పదకొండుమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

(స్వ. వి.)

రాష్ట్ర పాలన చలనచిత్రాల కమిటీ ప్రథమ సమావేశం 3 వ తేదీన విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు అధ్యక్షతన జరిగింది.

ఖాదీ గ్రామపరిశ్రమల అభివృద్ధి

తృతీయ ప్రణాళికా కాలంలో కొత్త విధానాన్ని రూపొందించాలని ఖాదీబోర్డు నిర్ణయం

హైద్రాబాద్, ఆగస్టు 4

అఖిల భారత ఖాదీ, గ్రామ పరిశ్రమలబోర్డు తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఖాదీ, గ్రామ పరిశ్రమల అభివృద్ధికి కొత్త విధానాన్ని రూపొందిస్తున్నది. యీ కొత్త పద్ధతికి "నయా మోడ్" అని పేరు పెట్టినది.

బోర్డు రెండు రోజుల సమావేశం నిన్న ఇక్కడముగిసింది అఖిలభారత ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు అధ్యక్షుడు శ్రీ వైకుంఠలాల్ మేహతా అధ్యక్షత వహించారు వివిధరాష్ట్రాల ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డుల అధ్యక్షులు, యితర ప్రతినిధులు సమావేశానికి హాజరయినారు.

కొత్త విధానంప్రకారం ప్రాథమిక యూనిట్ గ్రామస్థాయిలో నెలకొల్పబడుతుంది. అది స్వతంత్రంగా పని చేస్తుంది.

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలములో 3 వేల ప్రాథమిక యూనిట్లను నెలకొల్పాలని నిర్ణయించబడింది. ప్రస్తుతం గల మూడు లక్షలకు తోడు మరో మూడులక్షల అంబర్ చరఖాలు ప్రవేశపెట్టబడుతాయి.

ఖాదీ ఉత్పత్తిలో విద్యుచ్ఛక్తిని ఉపయోగించే అవకాశాల పరిశీలనకు ముగ్గురు సభ్యులుగల కమిటీని బోర్డు నియమించింది.

ఖాదీ కమిషన్ సభ్యులు నిన్న రాష్ట్రపతిని కలుసుకున్నారు.

గాలిలో తేమవలన అంటువ్యాధుల వ్యాప్తి

పెనెక్రాడీ, ఆగస్టు 4

"గాలిలో తేమ (హ్యూమిడిటి) నూటికి 85నుంచి 95 వంతుల వరకు ఉంటే అనేక అంటువ్యాధులు వ్యాపించడానికి అవకాశం ఏర్పడుతుందని ఒక జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ శాస్త్రవేత్త కె. హెచ్. బిర్డన్ అంటున్నారు అది నిజమని ధృవపడినట్లయితే, పెద్దపెద్ద ఆస్పత్రులు, ఆఫీసులు మొదలయిన వాటిలో గాలితేమను కంట్రోలుచేసి, తద్విధంగా పడిసెం, ఇన్‌ఫ్లూయెంజా మొదలయినవి వ్యాపించకుండా జాగ్రత్తపడవచ్చు. ఒక వ్యాధిగ్రస్తుడు తుమ్మినప్పుడు వచ్చే వేలాది సూక్ష్మకణాలు పైనతెల్పిన తేమఉన్న వాతావరణంలో చాలాసేపు తేలియాడుతూ ఉంటాయి. తేమ అంతకంటే హెచ్చుగా ఉంటే, ఆ వ్యాధి కణాలు ఉప్పు బరువెక్కి నేలమీదపడిపోతాయి గనుక, మరొకరు పీల్చేగాలి ద్వారా వారి శరీరంలో అవి ప్రవేశించే అవకాశము వుండదు తేమ తక్కువగా ఉన్న వాతావరణంలో అది తగినంతతేమలేని కారణాన చచ్చిపోతాయి 1957లో ఇన్‌ఫ్లూయెంజా పలుదేశాలలో విజృంభించి నప్పుడు, కొన్ని నగరాలలో దానివల్ల అట్టే బాధకలగలేదనీ, కాని, కొన్ని నెలల తరువాత, వాతావరణంలో తేమ నూటికి 85-95 వంతులకు హెచ్చుగానే ఆ నగరాలలో దానివల్ల చాలామంది బాధపడ్డారనీ లెక్కల వల్ల తెలుస్తున్నది.

గ్రామీణ గృహనిర్మాణ ప్రాజెక్టు పథకం

హైద్రాబాదు, ఆగస్టు 4

గ్రామీణ గృహనిర్మాణ ప్రాజెక్టు పథకం క్రింద గ్రామాల సమన్వితాభివృద్ధిని సాధించేనిమిత్తం, ప్రభుత్వం క్రిందటి సంవత్సరం డెవలప్‌మెంట్ కమీషనరు అధ్యక్షుడుగా ప్రత్యేక కమిటీనొకదానినిరాష్ట్ర రాజధానిలో ఏర్పాటుచేసింది. జిల్లా స్థాయిలలో కూడా ఇటువంటి కమిటీలు కలక్టరు అధ్యక్షుడుగా, కొందరుఅధికార, అనధికార సభ్యులతో నియమింపబడినది ఈ కమిటీలను తక్షణమే రద్దుపరచి వారి పనులను జిల్లా పరిషత్తులకు అప్పగించడానికి ఇప్పుడు ప్రభుత్వంఆదేశించింది.

బహుమతిబాండ్ల మొదటి లాటరీ

బహుమతుల వివరాల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 4

1960 సెప్టెంబరు 1 వ తేదీన మూడునెలలకొకసారి చొప్పున తొలిగా తీసే బహుమతిబాండ్ల లాటరీ 5 సంవత్సరాల బహుమతిబాండ్ల (1965) జారీ సందర్భంలో చేసిన ప్రభుత్వప్రకటనలోని నిబంధనల మేరకు ఈ క్రింది వరుసగల బహుమతిబాండ్లు చేరగలవని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ తాలూకు ఆర్థిక వ్యవహారాలశాఖ నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది:

100 రూపాయల విలువగల బహుమతి బాండ్లు- వరుసలు: ఎ,బి,సి,డి. ఇ,ఎఫ్,జి,హెచ్,జె,కె,ఎల్, ఎం,క్యు, మరియు యు.

5 రూపాయల విలువగల బహుమతి బాండ్లు- వరుసలు: ఎఎ, ఎబి,ఎసి, ఎడి, ఎఇ, ఎఎఫ్, ఎజి, ఎహెచ్, ఎజె, ఎకె, ఎఎల్, ఎఎం, ఎఎన్, ఎపి, ఎక్యు, ఎఆర్.

ఈబహుమతి బాండ్ల లాటరీ ఆరు చోట్ల — బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, నాగపూరులలో జరుగుతుంది. ఆ ఆరింటిలో ప్రతిచోటా ప్రముఖ అనధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలప్రతినిధులు, రిజర్వుబ్యాంకుఆఫ్ ఇండియా ప్రతినిధులూ గల ఒక సంఘం అజ్ఞాయిషీక్రింద యీ లాటరీ తీస్తారు. ఆ సంఘాలలో సభ్యులపేర్లు, ఏ కేంద్రంలో ఏ వరుసకు చెందినబాండ్లు లాటరీ తీసేదీ తర్వాతప్రకటిస్తారు

ఒక బహుమతికి లాటరీ తీయడం అవగానే నంబరు పర్చేము లు తిరిగి తొడుగులలోపెట్టి ఆయా రీపాలలో ఉంచుతారు. మళ్ళీవాటిని గడవలనే తిప్పి తర్వాత బహుమతి నిర్ణయిస్తారు ఆ వరుసకు కేటాయించిన బహుమతులన్నీ నిర్ణయించే వరకూ ఆవిధంగానే జరుగుతుంది. 100 రూపాయల బాండ్ల విషయంలో ఆ లాటరీ తీసేటప్పుడు ఏబహుమతికైనా 00000 అంకెవస్తే బహుమతి 1 లక్ష నెంబరుగల బాండుకు వెడుతుంది. ఐదు రూపాయల బాండ్లవిషయంలో 00000 అన్న అంకె వస్తే ఆ వరుసలోని 10 లక్షల నెంబరు బాండుకు బహుమతి వస్తుంది. ఒకే వరుస బాండ్లలో ఒకే నెంబరుబాండుకు ఒకటికి మించిన బహుమతివస్తే అతర్వాత తీసినలాటరీ పాటించక తిరిగి లాటరీ తీస్తారు.

ఒక్కొక్క వరుసగల బాండ్లకు లాటరీ వేర్వేరుగా తీస్తారు. ఒక వరుసను మించినబాండ్లను ఒకేసారిలాటరీ తీయవలసివస్తే అవరుసలను అకారాదిక్రమంలో లాటరీ తీస్తారు. బహుమతి మొత్తాల దిగువ క్రమంలో లాటరీ తీయబడుతుంది.

ఒక్కొక్కచోట లాటరీ పూర్తికాగానే ఫలితాలు ఒక రిజిస్టరులో వ్రాసి అజ్ఞాయిషీసంఘం ఆమోదం పొంది, పత్రికలకు విడుదలచేస్తారు. అన్ని కేంద్రాలలోనిఫలితాలనుభారత ప్రభుత్వ గెజిటులో ప్రకటించి అమ్ముకము కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు గెజిట్‌లో ప్రకటించబడినజాబితాయే ఖాయమయినది

1960 జూన్ 30 వ తేదీకి పూర్వం బాండ్లు కొన్నవారిలో బహుమతి వచ్చిన బాండు స్వంతదార్లు ఆబాండును ఋతవరిచి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా స్టేట్ బ్యాంకాఫ్ హైద్రాబాద్, స్టేట్ బ్యాంకాఫ్ మైసూరు, అనిలేని పోస్టు ఆఫీసులలోను, సబ్ ట్రెజరీలలోనూ అన్ని హెడ్ పోస్టాఫీసుల లోనూ దాఖలు చేయవచ్చును క్లయిము దాఖలుచేసిన ఆఫీసులోను బహుమతిసొమ్ము రిజర్వు బ్యాంకాఫ్ ఇండియా ఆమోదించిన తర్వాత ఇవ్వబడుతుంది.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శనివారం, ఆగస్టు 6

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే). 1-30 లలిత్‌సంగీత్ ఎ. మురళీధర రావు, 1-50 తె-వా, 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-30 బొమ్మరిల్లు (విజయవాడ నుండి రిలే), 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 "సాజ్ ఓ సాజ్" ఉర్దూ కార్యక్రమము, 7-30 విజయవాడ వలె, 7-40 ఆధునిక హిందీ మహాకావ్య: సాకేత్, 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ఇంగ్లీషులో ప్రసంగం, 8-10 విరామ సంగీతం, 8-15 శాస్త్రీయ సంగీత్, 8-30 రేడియో వార్తా వాహిని, 8-40 విరామ సంగీతం: 8-45 నేటి ప్రసంగము, 8-55 విరామ సంగీతము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము సిద్ధేశ్వరీదేవి (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (612 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 7-40 బృందగానం, 7-50 హైద్రాబాద్ ఎ వలె, 9-15 యాచకులసమితి నాటిక- రచన: న్యాపతి రాఘవరావు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 చిరాల వెంకటేశ్వర్లు, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 "వనితావాణి", 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 సంగీత శిక్షణ (పిల్లలకు), 2-20 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అణుశక్తి పరిశోధన- ప్రసంగము: యు. అశ్వత్థ నారాయణ, 7-40 ఫిల్ము సంగీతం, 8-00 చిరాల వెంకటేశ్వర్లు, 8-30 రేడియో వార్తావాహిని, 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 హైద్రాబాద్ బి వలె, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము- సిద్ధేశ్వరీదేవి (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

గోల్కొండ నియోజకవర్గం నుండి కార్పొరేషన్‌కు జరుగుతున్న ఎన్నికలో పోటీచేస్తున్న కెప్టెన్ అబ్దుల్ హమీద్‌ఖాన్ పోలింగ్‌ను ఆగస్టు 12 శుక్రవారం గాక 14 ఆదివారానికి వాయిదా వేయాలని కోరుతున్నారు.

15 వ వారము

కమాల్ అమ్రోహివారి

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

తా: మీనాకుమారి, రాజ్‌కుమార్, ఓంప్రకాష్.

సంగీతం:- శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

(Trupix)

5 వ సంయుక్త వారము

ప్రేక్షకులచే అన్ని థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి.

పద్మినీ పిక్చర్స్

పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం

(తెలుగు)

అమర్ టాకీస్

చిల్కలగూడ.

ఆటలు: 3-0, 6-15 మరియు 9-30 గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్

కర్నాటక విడుదల

నేటి రాత్రి

మోడర్న్ థియేటర్స్

సహస్రశిరచ్ఛేద

అపూర్వ చింతామణి

తా॥ గిరిజ, కాంతారావు, దేవిక, గుమ్మడి.

జగత్ టాకీస్

హైదరాబాద్, హైద్రాబాదు.

ఆటలు: 2-30, 6-15, 9-30.

(Nima)

3 వ వారము

ఆంధ్రా ఫిలిమ్స్:

మనసిచ్చిన మగువ

(తెలుగు)

తా॥ ఎస్. వి. రంగారావు, జెమినీగణేశన్, సూర్యకాంతం, సావిత్రి.

సాగర్ - హైద్రాబాద్.

ఆటలు: 2-45, 6-00, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

నేటి నుండి.

రామా- వరంగల్.

విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Trupix.

12-8-60 (శుక్ర) 3-00 గం॥ విడుదల

మీరు ఎదురుచూచుచున్న ఉత్తమ చిత్రము వెండితెర నలంకరించు చున్నది.

శ్రీ కృష్ణశాయ్ ఫిలిమ్సు:

వీరజగ్గడు

(తెలుగు)

తా: జైరాజ్, జమీన్, చంద్రశేఖర్, తివారి, కృష్ణకుమారి, మిశోముంతాజ్, మారుతి, బాబూరావు పహిల్వాన్.

కమల్ హైద్రాబాద్. & చిత్రా సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-00 మరియు 9-30 గం॥

మరియు లక్ష్మి-వరంగల్.

(Nima) —పూర్ణా విడుదల.

20 వ సంయుక్త వారము

దివదీపము వారవాదము సూతనరికార్డును సృష్టించుచున్న అసమాన చిత్రము

గురుదత్స్

చౌధ్వీ కా చాంద్

తా: గురుదత్, వహీదా రెహమాన్, జానీవాకర్.

దర్శకుడు: ఎమ్. సాదిక్. సంగీతం: రవి.

ప్రభాత్ - హైద్రాబాదు. ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥

అలంకార్ - సికింద్రాబాదు. ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) — జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

అన్ని చిత్రములలో కెల్లమేటి యైన చిత్రం



స్టెర్లింగ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ప్రయివేట్ లిమిటెడ్ వారు సమర్పించు

కె. ఆసిఫ్ వారి

మొగల్-ఎ-ఆజమ్

సంగీతము: నౌషాద్

నేడే పిడుదల

దక్షిణ భారతదేశ డిస్ట్రిబ్యూటర్లు జెమిని పిక్చర్స్ సర్క్యూట్ ప్రయివేట్ లిమిటెడ్ మజాసు-సికింద్రాబాద్-బెంగుళూరు-మధుర-ఎర్నాకులం.

ప్యాలెస్ & ప్యారడైజ్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 3-30, 6-30, 9-30.

(Bahar)

పూర్వపు ఒడంబడిక ప్రకారము ఈ చిత్రము నేటినుండి

జమ్‌ఖుద్ మహల్‌లో చూపబడును.

ఫిల్ మాలయాస్

* లా - ఇన్ - సిమ్లా *

తారలు: సాధన, జాయ్ ముఖర్జి.

ఆటలు: 3-30. 6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

చిత్రకళా పిక్చర్స్ విడుదల

(Trupix)

నేడు 2-30 గం॥ మహత్తరమైన విడుదల

ఒక ఉత్తమ ఇల్లాలి యొక్క పవిత్రమైన ప్రేమ, అభిమానము చూపు వినోద గాథ.

మరువరాని మహత్తర చిత్రము.

జీవన్ ఫిలిమ్స్ వారి

పతివ్రత

(తెలుగు)

తా॥ సావిత్రి, రాజసులోచన, జి. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, జెమినీ గణేశన్.

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి. సంగీతం: ఎమ్. రంగారావు.

దిల్‌షాద్

హైద్రాబాదు.

రాజేశ్వర్

సికింద్రాబాదు.

ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

(Nima) —జాగృతి పిక్చర్స్ రిలీజ్.

Eidted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda printing Press Hyderabad A. P.

ఇండో-పాక్ ఆర్థిక చర్చలు

రావల్పిండి, ఆగస్టు 4: ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్యగల ఆర్థిక సమస్యలపై చర్చల్ని కొనసాగించడానికి ఢిల్లీ రావలసిందని ఆహ్వానిస్తూ భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌నుండి ఆర్థికమంత్రి మహ్మద్ షోయిబ్‌కు లేఖవచ్చిందట.

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం ప్రకటన

1890 నాటి 9వ భారత రైల్వేల చట్టం 55, 56 సెక్షన్ల ప్రకారం అదనంగాఉండి నమోదు కానటువంటి ఇనుము, గాజు వస్తువులు, ఇతర వివిధ రకాల సామాన్లు సికిం:ద్రాబాద్ యు. జి, పి. ఓ లో 29-8-60 సోమవారం ఉదయం 10-30 నుండి సాయంత్రం 5 వరకు బహిరంగ వేలం ద్వారా అమ్మబడుతాయి. వస్తువుల వివరాలు అమ్మకపు నిబంధనలుగల పైట్రోస్టయిల్డు ప్రతులు పై కార్యాలయపు సి ఎన్. సి నుండి వేలం అమ్మకానికి ఒక వారం రోజులు ముందు నుండిపొందవచ్చు ఈసందర్భంలో పూర్తి వివరాలు సికింద్రాబాద్ క్లెయిమ్స్‌సూపరింటెండెంట్ నుండికూడా పొందవీలున్నది 27-8-60 శనివారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట, తిరిగి మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు సామాన్లను తనఖీ చేసుకోవచ్చును.

క్లెయిమ్స్ సూపరింటెండెంటు సి ఎస్. కార్యాలయం, సికింద్రాబాద్-డి. ఎన్. 3

తేదీ. 29-7-1961

5 వ సంయుక్త వారము

సుఖీభవ వారి:

భక్త శబరి

(తెలుగు)

తా: పండరీబాయ్, రాగిణి. ఎ. వి. సుబ్బారావు.

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి.

నిర్మాత: బి. ఆర్. నాయుడు.

కమల్- హైద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

నేటి నుండి:

సెలెక్టు- బొల్లారం.

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

చేనేత వస్త్రాల రిబేటు సమస్య

మూడవ ప్రణాళికలో రిబేటు క్రింద రు. 60 లక్షల ఖర్చుకు అవకాశం

హైద్రాబాద్, ఆగస్టు 4

రెండవ పంచవర్ష ప్రణాళికలోని తొలి మూడు సంవత్సరాలలో చేనేత వస్త్రం అమ్మకంపై ఇచ్చే రిబేటుపై జరిగినఖర్చుపడాదికినగటున రు.51.85 లక్షలవరకు ఉన్నట్లు లెక్క వేయబడినది. ఈసంవత్సరాల బకాయా క్లెయిములు ఇంకా పరిష్కరింప బడవలసి ఉన్నాయి మూడవ పంచవర్షప్రణాళికలో రిబేటుపద్దుక్రింద రు. 60 లక్షల మేరకు ఖర్చు ఉండగలదని అధికారుల అంచనా.

రిబేట్‌స్కీమును కొనసాగించాలా లేక ఎత్తివేయాలా అన్న అంశాన్ని పరిశీలించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పరచినది. రిబేటుపై వ్యయపరిచే డబ్బు ఎక్కువ లాభదాయకంగా ఇతర అభివృద్ధిపనులకు వినియోగింపవచ్చునన్న అభిప్రాయంగూడా కలదు. సహకార చేనేతసంఘాల ఈవిధంగా బలపరచవచ్చుగూడా. రిబేటుస్కీము శాశ్వతమైన దేకాని శాశ్వతమైనది కాదు.

భారతప్రభుత్వం ఈస్కీమును రద్దు చేయదలిస్తే ఈపద్దుక్రింద ఇచ్చేగ్రాంటు సొమ్ము ప్రత్యామ్నాయ స్కీములకై ఉపయోగించవచ్చును.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారత రైల్వేలచట్టం 55,56 సెక్షన్‌లప్రకారం డెలివర్ కాని సామాన్లు హైద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 1960 ఆగస్టు 21 ఆదివారం ఉదయం 10 గంటలకు బహిరంగవేలముద్వారా అమ్మివేయబడుతవి. వేలం సామాన్ల సరైన వర్ణన, నాణ్యత, పరిమాణాల్ని గూర్చి రైల్వే పరిపాలనా విభాగం ఏమాత్రంబాధ్యత వహించదు; ఏసామాన్లనైనా వేలంలో పెట్టకుండా నిలిపే హక్కుకూడా అధికారులకు ఉంది. అమ్మకానికి పెట్టేసామాన్లు హైద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో వేలం దినానికి రెండురోజులుముందుగా కార్యాలయపు పనివేళల్లో వచ్చి పరిశీలించుకోవచ్చును.

(సం)

డివిజనల్ సూపరింటెండెంట్

తరపున

వేలం ప్రకటన

వరంగల్ జిల్లా మరియు తాలూకాలోగల ముల్లంపల్లి, రామచంద్రాపూర్ గ్రామములలోని సేద్యపు భూములలో షుమారు 3400 విప్పచెట్లు, రిసీవర్, సిటీ సివిల్ కోర్టు వారిచే 12-8-1960 మధ్యాహ్నం 2-30 గం॥ పి. డబ్ల్యు. డి, డాక్ బంగ్లా హన్మకొండ (వరంగల్) నందు బహిరంగ వేలములో అమ్మబడునని ఇందుమూలమున ప్రజలకు తెలియజేయడమైనది.

శ్రీ హర్ నారాయణ్ లాల్, బి, ఎ ఎల్. ఎల్. బి అడ్వొకేట్ & రిసీవర్, ఎస్టేట్ ఆఫ్ అల్ ఖాన్, వనపర్తి బిల్డింగ్, మోజంజాహిమార్కెట్, హైదరాబాద్- (ఆంధ్ర)

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, ఆగస్టు 4

ప్రారంభం	30. 92
ముగింపు	30. 95

ఫిలిమ్స్ డివిజన్, బొంబాయి

కావలెను

1. 3 గురు లైబ్రేరియనులు (ఫిల్ము) నిమ్నజాతులకు ఒకటి, నిమ్నతరగతులకు ఒకటి ప్రత్యేకించబడినవి.

వేతనము: రూ 100-8-140-10-250 మామూలు అలవెన్సులు కాక: ముఖ్యమైన విద్యా యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైనది. ఫిలిమ్స్ ఎడిటింగ్ లో లేక ఫిలిమ్ లైబ్రరీలో మూడు సంవత్సరముల అనుభవము:

కోరదగినవి: లైబ్రరీ సైన్సులో డిప్లొమా. వయః పరిమితి 25 సంవత్సరములు.

2. 1. కేర్‌టేకర్: ఈ పదవి నిమ్నజాతుల అభ్యర్థులకు ప్రత్యేకించబడినది. వేతనము రూ 100-8-140-10-200 మరియుమామూలు అలవెన్సులు. కావలసిన యోగ్యతలు: (i) మెట్రిక్యులేషన్ లేక సమానమైనది. (ii) పెద్దసంస్థలలో సెక్యూరిటీ ఏర్పాట్లు చూచుటలోను భవనముల నిర్వహించుటలోటలు మరియు మజ్దూర్‌ల పర్యవేక్షణ మున్నగువాటిలో కనీసము 5 సంవత్సరముల అనుభవము. కోరదగినవి: గుర్తించబడిన విశ్వవిద్యాలయపు డిగ్రీ, పూర్వము సైన్యములో పని చేసిన వారికి ప్రాధాన్యం యివ్వబడును. వయః పరిమితి: 40 సంవత్సరములు.

ఈరెండు పదవులకు నిమ్నజాతులు, కొండతరగతులు మరియు కాందిశీకులకు మరియు పూర్వపు సైనికుల విషయములో 5 సంవత్సరముల వయః పరిమితి సడలింపు గలదు. నిమ్నజాతులకు, కొండతరగతులకు రిజర్వుచేయబడిన పదవికి తగిన అభ్యర్థులు లభించని యెడలఅట్టిపదవి రిజర్వుకాకుండా వుండును. వేతనపుస్కేళ్ళు రెండవ పే కమిషన్ సిఫారసులను బట్టి సవరించదగి ఉండును.

అభ్యర్థులు బొంబాయిలో "ఇంటర్ వ్యూకు" స్వల్ప వ్యవధిలోనే స్వంత ఖర్చుతో హాజరుకావలెను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములలోను లేక స్థానిక సంస్థల (నేమీ గవర్నమెంట్) కార్యాలయములలో పని చేయుచున్న అభ్యర్థులు తమదరఖాస్తులను తమ అధికారులద్వారా, ప్రయివేటు సంస్థలలో పని చేయుచున్నవారు నేరుగా యీ కార్యాలయమునకు పంపవచ్చును. నిరుద్యోగులైనవారు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో రిజిస్టరుఅయి యెడల, అట్టిఎక్స్ఛేంజి యీకార్యాలయమునకు సిఫార్సు చేయును. నిరుద్యోగులు నేరుగా దరఖాస్తులు పంపేయెడల పరిశీలించబడవు. దరఖాస్తులో, పేరు (ఇంటిపేరు క్రింద గుర్తుపెట్టబడి పెద్ద అక్షరములలో పూర్తిపేరు, అడ్రసు, పుట్టినతేది, విద్యాయోగ్యతలు, అనుభవము, నిమ్నజాతులు, కొండతరగతులు మున్నగు కులాలకు సంబంధించిన అభ్యర్థులు దరఖాస్తులవెంట, బెస్టిమోనియల్స్ మరియు సర్టిఫికెట్ల జతపరచి, కంట్రోలర్ ఆఫ్ ఫిలిమ్స్ డివిజన్ భారత ప్రభుత్వము, 24-పెడర్ రోడ్, బొంబాయి-26కు 26-8-1960వరకు అందునట్లు పంపవలెను. కవరు పైన ..... పదవికొరకు దరఖాస్తుఅని వ్రాయవలెను. అసంపూర్తి, అస్పష్టము మరియు తేదీతరువాత వచ్చినట్టి దరఖాస్తులు పరిశీలించబడవు.

DA-683(6)/60

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

ప్రకటన

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ ట్రైనీజి స్కీమ్‌లో సబ్‌ఓవర్‌సీర్ ఒక సంవత్సరము శాశ్వతమైన పదవికి దరఖాస్తులు కోరబడుచున్నవి. అమలులోవున్న నిబంధనలప్రకారము మామూలు అలవెన్సులు కాక వేతనం రూ. 75-3-105-4-125-5-150 దరఖాస్తుదారులు ఈ క్రింది యోగ్యతలుగలిగి యుండవలెను.

1. 30 సంవత్సరములకు తక్కువ వయస్సు.
2. తెలుగు భాష చదువుట వ్రాయుట అవసరము.
3. పూర్వపు హైద్రాబాద్, లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు L.E.C డిప్లొమా.

దరఖాస్తు అభ్యర్థి స్వంతదస్తూరితో పూర్తిచేసి క్రింద సంతకం చేసియున్న వారికి 21-8-60 మధ్యాహ్నం 1 గంటకు కాని లేక అంతకు పూర్వముగాని అందచేయవలెను. హైద్రాబాద్ నివాసులైన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

ఇతర వివరములను, కమిషనర్ మునిసిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్, కార్యాలయము నుండి పొందవచ్చును.

(సం) యమ్. ధర్మరాజ్ మథూర్,

150 నెహ్రూనగర్, మారెడ్‌పల్లి, సికింద్రాబాద్.

1-8-60

కమిషనర్

సికింద్రాబాద్, మునిసిపల్ కార్పొరేషన్.

టర్కీ ప్రభుత్వంచే విప్లవ ప్రయత్నం అణచివేత

అంకారా, ఆగస్టు 4: కొందరు సైనికులు విప్లవం తేబోతున్నారనే సూచనలు గమనించి వారిలో ముఖ్యులు 7 గురిని పదవిని విరమింపచేసి టర్కీ ప్రభుత్వం సకాలంలో దాన్ని తుదముట్టించి వేసింది. ఈ విధంగా పదవినుండి విరమింపజేయబడిన వారిలో సర్వసేనాని జనరల్ గోనువ్వలా కూడ ఉన్నారు. మరోఆర్గురు ఉన్నత సైనికాధికార్లతో బాటు యితనిని నిర్బంధించినట్లు కొన్నివార్తలుతెలియజేస్తున్నవి.

ప్రతిరాష్ట్ర రాజధానిలో "రెవల్యూషనరీ కోర్టు"ను నెలకొల్పాలని కూడ ప్రభుత్వం నిర్ణయించినది.

నేడు 2-30 నుండి

ప్రారంభం

అన్నపూర్ణా వారి

మాంగల్య బలం

(తెలుగు)

సుభాష్ టాకీస్

ముషీరాబాదు

ఆటలు: 2-30, 6-0, 9-30

అడ్వాన్సు బుకింగ్

(Trupix)

4% ఆంధ్రప్రదేశ్

రాష్ట్రఅభివృద్ధి ఋణం, 1969

జారీ చేయుధర నూటికి రు. 99.75

1960 ఆగస్టు 29 ప్రారంభం

ఋణం మొత్తం దాదాపు రు. 9 కోట్లు రాగానే నోటీసు లేకుండా ఆపుచేయబడుతుంది. ఏ పరిస్థితుల్లోనూ,

1960 సెప్టెంబరు 3 వ తేదీ

పనిసమయం తరువాత ఋణంస్వీకరించబడదు. బొంబాయి, కలకత్తా, కొత్తఢిల్లీ, మద్రాసు, బెంగుళూరులలోని, రిజర్వు బ్యాంకు కార్యాలయాలలోనూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలోనూ, ఆంధ్రప్రదేశ్ లో హైదాబాదు స్టేట్ బ్యాంకుశాఖలు, ట్రెజరీ పే- ఆఫీసులలోనూ, (స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖగానీ, హైద్రాబాదు స్టేట్ బ్యాంకుశాఖ లేక ట్రెజరీ పే-ఆఫీసు గానీ లేని చోట) ప్రభుత్వ ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోనూ, దరఖాస్తులు స్వీకరించబడును.

పైన పేర్కొన్న కార్యాలయాలు లేక బ్యాంకు శాఖలలో గానీ, లేక రాష్ట్రంలోని ట్రెజరీలు, సబ్‌ట్రెజరీలలోను పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

కుటుంబ నియంత్రణ పథకం?

జవాబుకొఱకు యీ చిత్రమును తప్పక చూడండి:

వినోదముతో నిండిన కుటుంబ గాథాచిత్రము

రాజ్ కళావారి సాంఘిక చిత్రము

* ఏక్ కే- బాద్- ఏక్ *

తా: దేవానంద్, నూతననటి శారద, తరల, ప్రభుదయాల్, ఎస్. కె. పేథిమ్, రాధాకృష్ణన్, హీరాలాల్.

నిర్మాత & దర్శకుడు: రాజ్ ఋషి. సంగీతం: ఎస్. డి. బర్మన్.

షకీలాబాను భూపాలి, రెండు రీల్స్ కార్యక్రమం జంటనగరములలోని ఖవాలి అభిమానులకు స్వర్ణావకాశము.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

(Trupix) —ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

ఉత్సాహము!

ఉల్లాసము!!

వినోదము!!!

పక్షిరాజా వారి పసందైన మరొక మహత్తర చిత్రము విడుదలకు సిద్ధముగా నున్నదని సినిమా ప్రేక్షకులకు శుభవార్త నందించుచున్నందుకు సంతోషించుచున్నాము.

అగ్గిరాముడు చిత్రముకన్న మిన్నయైన చిత్రము విడుదలగుచున్నది.

ఆగస్టు 11 న విడుదల

పక్షిరాజా వారి

* విమల *

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు. సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, సంధ్య.

నిర్మాత & దర్శకుడు: ఎస్. ఎమ్. ఎస్. నాయుడు.

సాగర్ & అజంతా

మరియు రాజరాజేశ్వరి - వరంగల్.

(Trupix) ఛమ్రియా విడుదల.